ప్రజాశక్తి

బుధవారం 1 మార్చి 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా



రైతులకు చెక్కు అందిస్తున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు, ఎంఎల్ఎలు వసంత, విష్ణు, ఎంఎల్‌సి అరుణ్

రైతులకు దన్నుగా 'భరోసా'

- ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కలెక్టర్లు డిల్లీరావు, రంజిత్ బాషా
- రెండు జిల్లాల్లో 2,85,843 మందికి రూ.62.26 కోట్లు జమ

ప్రజాశక్తి - విజయవాడ రూరల్, కలెక్టరేట్ (కష్ణా) : రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ రైతు భరోసా పథకంతో రైతులకు పెట్టుబడి సాయం, ఇన్‌పుట్ సబ్సిడీలను అందిస్తూ రైతన్నలను అన్ని వేళలా ఆదుకుంటోందని ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కలెక్టర్లు ఎస్.డిల్లీరావు, పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. గుంటూరు జిల్లా తెనాలి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వరుసగా నాలుగో ఏడాది మూడో విడతగా వైఎస్ఆర్ రైతు భరోసా – సీఎం కిసాన్, ఇన్‌పుట్ సబ్సిడీ పథకాల ద్వారా లబ్ధిని మంగళవారం నేరుగా రైతుల ఖాతాలకు జమ చేశారు. ఎన్‌టిఆర్ జిల్లాకు సంబంధించి గొల్లపూడిలోని రైతు భరోసా కేంద్రం నుండి కలెక్టర్ ఎస్.డిల్లీరావు, ఎంఎల్ఎలు వసంత కృష్ణప్రసాద్, మల్లాది విష్ణు, ఎంఎల్‌సి మొండితోక అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొని జిల్లాలో మూడో విడత 1,34,338 మంది రైతుల ఖాతాల్లో రూ.29.33 కోట్లను అందజేశారు. విజయవాడ రూరల్ మండలంలో 156 మంది రైతులకు రూ.18.82 లక్షల పెట్టుబడి రాయితీ ఇచ్చారు. అలాగే కృష్ణాజిల్లాకు సంబంధించి మచిలీపట్నంలోని జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో 1,51,505 మంది రైతులకు రూ.32.93 కోట్ల చెక్కును కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల (మిగతా 6లో)

రైతులకు చెక్కు అందిస్తున్న కలెక్టర్ పి.రంజిత్ బాషా, జడ్‌పి చైర్‌పర్సన్ ఉప్పాల హారిక

భౌభౌలతో బెంబేలు

- వీధుల్లో స్వైర విహారం
- ముగ్గురి చిన్నారులకు తీవ్ర గాయాలు
- హైదరాబాద్ ఘటన నుండి పాఠం నేర్వని విఎంసి
- హడలిపోతున్న నగరవాసులు

ప్రజాశక్తి-భవానీపురం, విజయవాడ : ఇటీవల హైదరాబాద్‌లో ఓ చిన్నారిని కుక్కలు చుట్టిముట్టి చంపేసిన ఘటన తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలను తీవ్రంగా కలిచివేసింది. ఓ చిన్నారిపైపడి కుక్కలు స్వైర విహారం చేసిన ఘటన రెండు రాష్ట్రాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఈఘటన నేపథ్యంలో తెలంగాణా ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తమయ్యాయి. చివరికి ప్రతిపక్ష పార్టీల నేతలు ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేయగా, హైకోర్టు కూడా జోక్యం చేసుకునే పరిస్థితి ఏర్పండి. కుక్కల బెడద ఇంతలా పెరిగిపోయింది. విజయవాడ నగరంలో కూడా కుక్కల పరిస్థితి హైదరాబాద్‌నే తలపిస్తోంది. హైదరాబాద్ ఘటన జరిగిన తర్వాత కూడా విజయవాడ నగర పాలక సంస్థ అధికారులు స్పందించకపోవడంతో సోమవారం ముగ్గురు చిన్నారులు కుక్కల బారినపడి తీవ్రంగా గాయపడ్డారు. భవానీపురం రైతుబజార్ సమీపంలోని నూరీ మసీద్ రోడ్డులో పాఠశాల నుంచి ఇంటికి వెళ్తున్న భవానీపురం ప్రాంతానికి చెందిన బషీర్ కుమారుడు నజీరుల్లా, కె.చందు, ప్రమీల కుమార్తె జస్సికా, కుమారుడు చైతన్వేష్ కుమార్‌లను వీధి కుక్కలు (మిగతా 6లో)

నజీరుల్లా గాయాలను చూపుతున్న తండ్రి

కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన బాలిక జెస్సికా

వీధి కుక్కలను నియంత్రించాలి : సిపిఎం కార్పొరేటర్, పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు

సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు, నాయకులు ఎస్.సుబ్బారెడ్డి, కాంతారావు భవానీపురంలో కుక్కకాటుకు గురైన జస్సికా, చైతన్వేష్‌లను మంగళవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ వీధికుక్కలను నియంత్రించాలని అధికారులను డిమాండ్ చేశారు. కుక్క కాటుకు గురైన చిన్నారులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని, ప్రాథమిక వైద్యశాలల్లో కుక్కకాటుకు చికిత్సను అందుబాటులోకి తీసుకురావలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతంకాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కుక్కకాటు బాధితులు చికిత్సకు వేలాది రూపాయలు ఖర్చు పెట్టాల్సి వస్తోందన్నారు.

నియంత్రణకు చర్యలు : విఎఎస్ డాక్టర్ రవిచంద్

పిల్లలపై వీధి కుక్కల దాడి చేసి గాయపరిచిన నేపథ్యంలో వాటి నియంత్రణకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక సంస్థ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ (విఎఎస్) డాక్టర్ ఎ.రవిచంద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ తమకు దిశానిర్దేశం చేశారని తెలిపారు. ప్రస్తుతం రోజుకు 45 చొప్పున జంతు జనన నియంత్రణలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సంఖ్యను 100 పెంచాలని కమిషనర్ ఆదేశించినట్లు తెలిపారు. వీధి కుక్కలతోపాటు పెంపుడు కుక్కల వివరాలపై సమగ్రమైన సర్వే నిర్వహించనున్నామని తెలిపారు. రోజుకు 70 నుండి 80 వరకు వీధి కుక్కలకు ఎఆర్‌వి వ్యాక్సిన్ చేయాల్సి ఉందని పేర్కొన్నారు. వీధి కుక్కల సమస్యపై 1800 425 2000 విఎంసి టోల్ ఫ్రీ నెంబర్, 8181960909 విఎంసి వాట్సఫ్ నెంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

బందరు పోర్టుకు కేంద్రం

పర్యావరణ అనుమతులు మంజూరు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నం పోర్టు పనులను త్వరలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి ప్రారంభిస్తారని బందరు ఎంపి వల్లభనేని బాలశౌరి ఒక ప్రకటనలో తెలిపారు. పోర్టు నిర్మాణానికి అవసరమైన పర్యావరణ అనుమతులను కేంద్రపర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ మంగళవారం అనుమతులు మంజూరు చేసిందని ఆయన తెలిపారు. ఎపి మారిటైమ్ బోర్డ్, గ్రీన్‌ఫీల్డ్ దీని నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. 35 మిలియన్ మెట్రిక్ టన్స్ పర్ యానం (ఎంఎంటిపిఎ) కార్గో హ్యాండ్లింగ్ కోసం ఫేజ్ -1 లో నాలుగు బెర్తులు, ఫేజ్ -2 లో 80.97 ఎంఎంటిపిఎ కార్గో హ్యాండ్లింగ్ కోసం మరో 12 బెర్తుల నిర్మాణం, మొత్తం 16 బెర్తులతో 115.97 ఎంఎంటిపిఎ కార్గో హ్యాండ్లింగ్ చేసేవిధంగా ప్రణాళికలు తయారు చేసినట్లు తెలిపారు. పోర్టుకు అవసరమైన 2,935 ఎకరాల్లో 225 ఎకరాలు రోడ్లు, రైలు కనెక్టివిటీకి, 155 ఎకరాలు డ్రెడ్జింగ్ ఆన్ ల్యాండ్ సైడ్‌కు ఉద్దేశించినట్లు తెలిపారు. సుమారు 3.5 కిలోమీటర్ల తీరప్రాంతంలో ఓడరేవు నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రాథమిక దశలో 80 వేల డేడ్ వేట్ టన్నేజ్ వేజల్స్‌ను కూడా అనుమంతించే స్థాయిలో పోర్ట్ నిర్మాణం జరగనుందని పేర్కొన్నారు. పోర్ట్ మొదటి దశను రూ.5155.73 కోట్లు, రెండో దశ రూ.6308.16 కోట్లు, మొత్తం రెండు దశలను రూ.11,464 కోట్లతో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. సుమారుగా 1187.75 ఎకరాల్లో నిర్మించే ఈ పోర్ట్ వల్ల 6550 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.

పెట్రేగుతున్న ఇసుక మాఫియా

- అనుమతుల్లేని చోట తవ్వకాలు
- లారీల ఓవర్ లోడ్‌తో గ్రామీణ రోడ్లు ధ్వంసం
- అడ్డుకుంటున్న ప్రజలను బెదిరిస్తున్న పోలీసులు ?

ప్రజాశక్తి - కంచికచర్ల : నందిగామ నియోజకవర్గంలో ఇసుక మాఫియా పేట్రేగిపోతోంది. ఇసుక తవ్వకాలకు ఒక ప్రాంతంలో అనుమతులు తీసుకుని అనుమతులు లేని చోట తవ్వకాలు జరుగుతున్నాయి. అలాగే 18 టన్నులకు సీనరేజి చలానా కట్టి, ఒక్కో లారీలో 45 నుండి 50 టన్నుల వరకు ఓవర్ లోడు వేస్తున్నారు. ఈ ఓవర్ లోడ్ ఇసుక లారీలు గ్రామీణ ప్రాంతాల్లోని ఇరుకు రోడ్లపైగా వెళు తుండడంతో లక్షలాది రూపాయలు వెచ్చించి వేసిన రహదారులు దెబ్బతినడంతోపాటు ప్రజలు పలు రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామాల్లో ట్రాక్టర్, ఆటోలపై కూలీలను తరలిస్తుంటే వాటిని పట్టుకుని కేసులు నమోదు చేసి, వేల రూపాయలు జరిమానా విధించే పోలీసులకు ఓవర్ లోడ్‌తో తిరిగే లారీలను వదిలివేస్తున్నారు. గతప్రభుత్వ హయాంలో ఇసుక అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణా జరిగిందని ప్రస్తుత అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు గగ్గోలు పెట్టారు. కానీ ఇప్పుడు జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాపై మాత్రం నోరు మెదపటంలేదు. గని ఆత్కూరు, జొన్నలగడ్డ, కంచల, ఐతవరం, మాగల్లు తదితర ప్రాంతాల్లో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాపై ఆయా గ్రామాల ప్రజలు ధ్వజమెత్తుతున్నారు. ఆ లారీలను అడ్డగిస్తే వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇసుక తవ్వకాలు (మిగతా 6లో)

గ్రామస్తులు అడ్డుకున్న ఇసుక లారీ వద్ద పోలీసుల హడావుడి

బస్టాండ్లో విగ్రహం ఏర్పాటుపై ఆగ్రహం

జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాస

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాసగా జరిగింది. ఆర్టీసీ బస్టాండ్‌లో అనుమతి లేకుండా మాజీ సర్పంచ్ సామినేని విశ్వనాథం విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై మంగళవారం జరిగిన సమావేశంలో టిడిపి కౌన్సిలర్లు అడిగిన ప్రశ్నకు వైసిపి కౌన్సిలర్లు సమాధానం ఇవ్వకపోవడంతో వాగ్వివాదం చోటుచేసుకుంది. కౌన్సిలర్ల మధ్య ఘర్షణ జరగకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కౌన్సిల్ సమావేశాన్ని మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర వాయిదా వేశారు. వైసిపి కౌన్సిలర్లపై చర్యలు తీసుకోవాలని చైర్మన్ పోడియం వద్ద టిడిపి కౌన్సిలర్లు ధర్నాకు దిగారు. దీంతో టిడిపి కౌన్సిలర్లను నెల రోజుల పాటు చైర్మన్ సస్పెండ్ చేశారు. చైర్మన్ ఆదేశాలతో టిడిపి కౌన్సిలర్లను జగ్గయ్యపేట స్టేషన్‌కు తరలించారు. టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి జరిగిన విషయాన్ని కౌన్సిలర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ వైసిపి కౌన్సిలర్లే టిడిపి మహిళా కౌన్సిలర్ల మీదకు వచ్చి బెదిరించి భయభ్రాంతులకు గురి చేశారన్నారు. కౌన్సిల్ హాల్లోకి పోలీసులు వెళ్లకూడదనే నిబంధనలు ఉన్నా టిడిపి కౌన్సిల్ సభ్యులను లాక్కొని వెళ్లారన్నారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా న్యాయ పోరాటం చేస్తామన్నారు.

నియమాలు పాటించాలి : చైర్మన్

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర విలేకరులతో మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశంలో టిడిపి కౌన్సిలర్ల తీరు కౌన్సిల్ సభ్యులకు చెడ్డ పేరు తీసుకువచ్చేలా ఉందన్నారు. పోడియం వద్దకు దూసుకువచ్చి విచక్షణారహితంగా అరుస్తూ తోటి కౌన్సిలర్లను దుర్భషలాడారన్నారు. దీంతో టిడిపి కౌన్సిలర్లు 13 మందిని నెల రోజుల పాటు సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. ఇక నుంచైనా కౌన్సిల్ సభ్యులు నియమాలు తెలుసుకుని వ్యవహరించాలన్నారు.

ఎంఎల్ఎ జగన్మోహనరావుకు నిరసన సెగ

ప్రజాశక్తి-కంచికచర్ల: పరిటాల గ్రామంలో మంగళవారం రాత్రి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావుకు నిరసన సెగ తగిలింది. గ్రామంలోని

ముస్లిం ఏరియాలో తమ ఇంటికి రావద్దని పలువురు మహిళలు అడ్డుపడ్డారు. 'ఎమ్మెల్యేగా గెలిచాక నాలుగేళ్లకు మా వీధికి వచ్చావు. ఒక్కో గదిలో పది మంది ఉంటున్నాం... ఇంటి స్థలం కూడా ఇవ్వలేదు' అంటూ కొందరు మహిళలు ఎమ్మెల్యేను నిలదీశారు. 30 గజాలు ఉన్న ఇంటికి రెండు ఇంటి పన్నులు వచ్చాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెన్షన్లు, పథకాలు తీసేశారని కొందరు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో కరెంట్ స్తంభాలు వేయమని ఏడాది కాలంగా అడుగుతున్నా దిక్కులేదని గొడవ చేశారు. దీంతో కాలనీ వాసులకు, ఎమ్మెల్యే అనుచరులకు వాగ్వాదం జరిగింది. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని ఎమ్మెల్యేను అక్కడ నుంచి పంపించి వేశారు.

సాగర్ జలాలు విడుదల చేయాలి

ప్రజాశక్తి-మైలవరం: మైలవరం మండలానికి సాగర్ జలాలను

విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వి.వెంకట్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం మండల కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాతావరణ ప్రతికూల పరిస్థితులు కారణంగా మామిడి, మిర్చి, మొక్కజొన్న రైతులు పెద్ద ఎత్తున నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అనవసర సమయంలో నీరు వథాగా సముద్రంలో కలిసిపోయిందని, అవసరమైన సమయంలో నీరు అందకపోవడంతో పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. అధికారులు స్పందించి వెంటనే సాగర్ జలాలను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు రావుల సుబ్బారావు, సూరి రైతులు పాల్గొన్నారు.

బీమా అందజేత

ప్రజాశక్తి-గంపలగూడెం: ఊటుకూరు గ్రామంలోని షేక్ మోమిన్ సాహెబ్ ఇటీవల మృతిచెందడంతో ఆయన భార్యకు మంగళవారం వైఎస్ఆర్ బీమా నుండి పది వేల రూపాయలు అందజేసినట్లు పిఎసిఎస్ అధ్యక్షులు ఆలపాటి ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొల్లెపోగు రేణుక, ఉప సర్పంచ్ సంగీతం రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

రమణారెడ్డికి వీడ్కోలు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సి.రమణారెడ్డి బదిలీ అయిన సందర్భంగా బార్ అసోసియేషన్

అధ్యక్షులు కన్నెకంటి జీవరత్నం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా అడిషనల్ డిస్టిక్ జడ్జి వి.శ్రీనివాసరావు, సీనియర్ సివిల్ జడ్జి వి.లక్ష్మీ రాజ్యం పాల్గొని రమణారెడ్డి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వి.విజయకుమార్, కార్యదర్శి డి.ఫణికుమార్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ జె వెంకటరత్నం, జాయింట్ సెక్రెటరీ జి సుమన్, ఏడిజే కోర్టు ఏపీపీ ఈ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణంపై సమీక్ష

ప్రజాశక్తి-నందిగామ: పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలపై పలు శాఖల అధికారులతో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో ఇల్లు నిర్మించుకున్న, నిర్మించుకునే లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలన్నారు. కరెంటు మీటర్లు అందజేయడంలో ఎలక్ట్రిసిటీ అధికారులు జాప్యం లేకుండా చూడాలన్నారు. జగనన్న కాలనీలను మోడల్ కాలనీలుగా తీర్చిదిద్దే బాధ్యత అధికారులపై ఉందన్నారు.

పాల ధర పెంపును ఉపసంహరించాలి : సిపిఎం

ప్రజాశక్తి-వన్‌టౌన్: కృష్ణాజిల్లా మిల్క్ డైరీ యాజమాన్యం వినియోగదారుల ఇబ్బందులను ఏమాత్రం పట్టించుకోకుండా సంవత్సరానికి మూడు సార్లుగా లీటర్ రెండు రూపాయలు చొప్పున ఏడాదికి ఆరు రూపాయలు పాల రేట్లు పెంపుదల చేయడం అన్యాయమని సిపిఎం పశ్చిమ నగర్ కమిటీ మంగళవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేసింది. పెట్రోల్ ముడిచమురు ధరలు సాకుగా చూపి పాల రేట్లు పెంచడం పాల వినియోగదారులపై భారాలు వేయడానికి సాకుగా మారిందని సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు తెలిపారు. వినియోగదారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోకుండా అడ్డగోలుగా పెంపుదల చేయడం సరికాదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యాన్ని పౌష్టికాహార లోపాలను సరిచేసే విధంగా పాల వినియోగదారులకు రాయితీ కల్పించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పాల ఉత్పత్తులపై జిఎస్టి వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ ధరల పెంపుదలకు వ్యతిరేకంగా ప్రజాసంఘాలు పాల వినియోగదారులు తమ నిరసనను తెలియజేయాలని సిపిఎం అండగా ఉంటుందని తెలిపారు.

మిక్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కంచికచర్ల: ఈ నెల 24, 25 తేదీల్లో రెండు రోజుల పాటు ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండ సమీపంలో గల ఆర్‌కె ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఆటల పోటీల్లో కంచికచర్ల మిక్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. బాలికల ఆటల పోటీల్లో త్రో బాల్, టెన్నికాయిడ్ పోటీల్లో మిక్ కళాశాల విద్యార్థినులు విన్నర్ గా నిలిచినట్లు తెలిపారు. పురుషులు విభాగంలో మిక్ కళాశాల విద్యార్థులు వాలీబాల్ లో ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. మంగళవారం కళాశాల లో జరిగిన కార్యక్రమంలో ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులను కళాశాల పాలకవర్గం తరుపున సీఈఓ డి పాండురంగారావు, అకడమిక్ డైరెక్టర్ టి వంశీ కిరణ్, పీడి నిమ్మగడ్డ శౌరయ్య తదితరులు పాల్గొన్నారు.

3, 4 తేదీల్లో వికాస్‌లో సదస్సు

ప్రజాశక్తి-విజయవాడరూరల్: నున్నలోని వికాస్ విద్యా సంస్థల్లో ఈ నెల 3, 4 తేదీల్లో వికసిత్ 2కె 23 జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు కళాశాల చైర్మన్ ఎన్.నర్సిరెడ్డి తెలిపారు. ఈ మేరకు కళాశాల అవరణములో సదస్సు పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి రెండు వేల మందికి పైగా ఇంజినీరింగ్ విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొంటారన్నారు. విజేతలకు బహుమతులు అందించను న్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ధ్యేయం : వనిత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని ప్రభుత్వ విప్ ఉదయభాను స్వగృహంలో సామినేని విమలభాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి మహిళలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హోం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ మహిళా సాధికారతే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. విమలభాను మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళల కోసం అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు.

పంటల పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట, వత్సవాయి: మండలంలోని గంద్రాయి, మల్కాపురం, వత్సవాయి మండలంలోని మంగొల్లు

గ్రామాల్లో టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ మంగళవారం పర్యటించి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ సాగునీరు అందించి రైతులను ఆదుకోవడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. షెడ్యూల్ ప్రకారం వాటర్‌ను రిలీజ్ చేయలేకపోవడం వల్ల మొక్కజొన్న, మిర్చి, వరి పంటలు దెబ్బతిన్నాయన్నారు. రెండు రోజులలో పూర్తిస్థాయిలో నాగార్జునసాగర్ డివిఆర్ కెనాల్ నుంచి నీరందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొఠారి సత్యనారాయణ ప్రసాద్, వడ్లమూడి రాంబాబు, గడ్డం ఏసుబాబు, శీతల శ్రీను, ముండ్లపాటి శరత్, పల్లె బోయిన నాగరాజు, కళ్యాణం భాస్కరరావు, అత్తులూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'కామినేని'లో ఎంఐసిఎస్ సర్జరీలు విజయవంతం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: నగరంలోని కామినేని హాస్పటల్స్ నందు హృద్రోగంతో ఇబ్బంది పడుతున్న ఇద్దరు రోగులకు అరుదైన ఎంఐసిఎస్ సర్జరీలను విజయవంతంగా నిర్వహించినట్లు హాస్పటల్ సీనియర్ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ విశాల్ కాంటే తెలిపారు. హాస్పటల్ కాన్ఫరెన్స్ హాల్ నందు మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరుకు చెందిన కరిచేటి లక్ష్మీనాగ వెంకటేశ్వరరావుకు మినిమల్లీ ఇన్వేసివ్ ఆఫ్ పంప్ సీఏబీజీ సర్జరీ చేసినట్లు తెలిపారు. అలాగే పెనమలూరుకు చెందిన కేతరాజు అరుణారావుకు ఎంవిఆర్ మినిమల్లీ ఇన్వేసివ్ కార్డియాక్ సర్జరీ చేసినట్లు తెలిపారు. రెండు సర్జరీలు కూడా విజయవంతంగా చేశామని రోగులు పూర్తిస్థాయిలో కోలుకుంటున్నారని తెలిపారు. మినిమల్లీ ఇన్వేసివ్ కార్డియాక్ సర్జరీ (ఎంఐసిఎస్) అనేది అత్యంత అధునాతన సర్జికల్ టెక్నిక్ అన్నారు. ఓపెన్ హార్ట్ సర్జరీలకు బదులుగా చిన్న కోతల ద్వారా సంక్లిష్ట గుండె సర్జరీలు చేయడంతో ముడిపడి ఉందన్నారు. సంప్రదాయక సర్జరీలతో పోలిస్తే ఎంఐసిఎస్ సర్జరీల నుండి అనేక ప్రయోజనాలున్నాయన్నారు వేగంగా కోలుకోవడం, తక్కువ గాట్లు, ఇన్ఫెక్షన్ రిస్కు తగ్గడం, ఆరోగ్య సంరక్షణ వ్యయాలు తగ్గడం, రోగులు సాదారణ పనులను త్వరగా చేసేందుకు వీలు కల్పించం లాంటివి ఈసర్జరీల ఉంటాయన్నారు. హాస్పటల్ సీఓఓ డాక్టర్ నవీన్ మాట్లాడుతూ ఇలాంటి సంక్లిష్ట సర్జరీలు అత్యంత ఖచ్చితత్వంతో చేయగలిగిన అత్యంత నైపుణ్యాలు కలిగిన బృందాన్ని కలిగి ఉన్నామని తెలిపారు. ఈసమావేశంలో సీనియర్ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ భరత్, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ ఎం.ఎస్.ఎన్. పవన్‌కుమార్, సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ ఎం.వి. కళ్యాణ్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు జిల్లావ్యాప్తంగా మంగళవారం జరిగాయి. ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల్లో, విద్యాలయాలు, కళాశాల్లో విద్యార్థినీ విద్యార్థులు సైన్స్ నమూనాలను ప్రదర్శనల్లో పెట్టారు. మచిలీపట్నం అర్బన్ : స్థానిక భాస్కరపురంలోని శ్రీ చైతన్య స్కూలు ఆవరణలో మంగళవారం జాతీయ సైన్సు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా డిఎస్పీ షేక్ మాసూమ్ భాషా హాజరై విద్యార్థుల ఎగ్జిబిషన్ ప్రారంభించారు. డైరెక్టర్ సాబుజాన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు డైరెక్టర్ సాబుజాన్ బహుమతులు అందజేశారు. సాబుజాన్, ఉపాధ్యాయురాలు ఝాన్సీ సాబు, సైన్సు ఉపాధ్యాయులు పివి శ్రీను, శివ ప్రసాద్, ఎన్.శ్రీను, సౌజన్య, నాగమణి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **గన్నవరం :** మండలంలోని గొల్లనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక



బంటుమిల్లి మండలంలో

గన్నవరం మండలంలో

మచిలీపట్నంలో

ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ అర్ వి శ్రీనివాస రావు, అకాడమిక్ డేన్ పి వి వి నాగేశ్వర రావు, జోనల్ కోఆర్డీనేటర్ అశోక్ కుమార్, రీజనల్ ఇన్చార్జ్ ఏజిఎం మురళీకృష్ణ పాల్గొన్నారు.బంటుమిల్లి : కొమ్మారెడ్డి పాఠశాలలో 'జాతీయ సైన్స దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సివి రామన్ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.శ్రీనివాసరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సైన్సు ఉపాధ్యాయిని సిహెచ్ రేవతి సైన్స్ దినోత్సవం గురించి వివరించారు. ఎల్‌కెజి నుండి 10 వ తరగతి విద్యార్థులు 250 పైనా ప్రాజెక్టులను తయారుచేసి ప్రదర్శించారు. వీటిలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన సుమారు 20 మందికి పాఠశాల యంగ్ డైరక్టర్ కొమ్మారెడ్డి చైతన్య బహుమతులు ప్రధానం చేశారు. బంటుమిల్లిలోని సెయింట్ జోసెఫ్ పాఠశాల ఆవరణలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామానుజన్ చిత్రపటానికి స్కూల్ ప్రదర్శనను పూర్వ విద్యార్థి సంఘ బాధ్యులు (1974-75) కె.భానుమతి, ఉడతా రామకృష్ణ, తమ్మిశెట్టి రఘుబాబు,ఎస్. మురళీధరరావు పేరెంట్స్ కమిటీ చైర్మన్ బొడ్డు ప్రసాద్ ప్రారంభించారు. గతేడాది పదోతరగతి టాపర్స్ ఎం.పోషిత శ్రీ వి.మౌనికలకు రూ.2500 చొప్పున నగదు ప్రోత్సాహాన్ని అందజేశారు. విజ్ఞాన శాస్త్ర రంగోలి పోటీల్లో విజేతలకు ఆర్గానిక్ కిచెన్ గార్డెన్‌కు సహకారం అందిస్తున్న 'జన్యా ఫౌండేషన్' వారి మెడల్స్‌ను విద్యార్థులకు అందజేశారు. ఉయ్యూరు: శ్రీ చైతన్య స్కూలులో సైన్స్ ఎగ్జిబిషన్‌ను మండల విద్యాశాఖ అధికారి పద్మారాణి, రోటరీ సర్వీస్ ట్రస్టు చైర్మన్ జి.వెంకటేశ్వరరావు ప్రారంభించారు. విద్యార్థులు 250 ప్రాజెక్టులు తయారుచేసి అబ్బురపర్చారు. ప్రాజెక్టు రూపకల్పనలో సహకరించిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు స్కూల్ ప్రిన్సిపాల్ పుల్లయ్య అభినందనలు తెలిపారు. ఎక్స్పోలో ప్రదర్శించిన అంశాలకు ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులు అందజేశారు. డీన్ నాగేంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఉయ్యూరు ఇంగ్లీషు మీడియం స్కూల్లో సైన్స్ ప్రదర్శనను చెరకుపరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త నాగేంద్ర ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక అంశాలను పిల్లల వైద్య నిపుణుడు పిన్నమనేని పవన్ కళ్యాణ్ పరిశీలించి న్యాయనిర్ణేత గా వ్యవహరించారు. భాస్కర్, సుధాకర్ తదితరులు పాల్గొనగా స్కూల్ డైరెక్టర్ ఎంకె బాబు విద్యార్థుల ప్రతిభను తెలియజేశారు. నారాయణ టెక్నోస్కూల్లో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనను మండల విద్యాశాఖ అధికారి పద్మారాణి ప్రారంభించారు. సుధీర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత నూకల సుధీర్ తదితరులు పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్కూల్ ప్రిన్సిపాల్ తోటజ్యోతి, ఏఓ రామకష్ణప్రసాద్, డీన్ ప్రసాదరాజు పాల్గొన్నారు. **అవనిగడ్డ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజిక్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. ఉమారాణి అధ్యక్షతన నిర్వహించారు. అంతర్జాతీయ పరిశోధనా సంస్థ120 ఆర్ కవర పేజీని బి ఎస్ డి ఓ ఎస్ శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఫిజిక్స్ వివాగాధిపతి డాక్టర్ పి బి సంధ్య శ్రీ, కళాశాల ప్రిన్సిపాల్ ఉమారాణి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె వి శాంతకుమారి మాట్లాడారు. ఫిజిక్స్ విభాగం అధ్యాపకులు డాక్టర్ వై ఎన్ సి హెచ్ రవిబాబు, ఇతర విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **చల్లపల్లి :** విద్యార్థులు సివి రామన్, అబ్దుల్ కలాం, ఐన్స్టీన్, డార్విన్ వంటి గొప్ప శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకుని సైన్స్ లో విశేషమైన ప్రతిభ కనబరిచి దేశానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ప్రిన్సిపల్ నాగళ్ళ భీమారావు కోరారు. తొలుత సర్ సివి రామన్ చిత్రపటానికి శ్రీ విజయ అకాడమీ ప్రిన్సిపల్ నాగళ్ళ భీమారావు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రయోగాలను సందర్శించారు. సైన్స్ ప్రయోగాలు చేసిన విద్యార్థినీ విద్యార్థులను కరస్పాండెంట్ గొర్రెపాటి చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ నాగళ్ళ భీమారావు, ఏవో వేమూరి విశ్వేశ్వరరావు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు. **మొవ్వ :** కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర జడ్పీ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఏలేశ్వరపు ప్రశాంత్, ప్రధానోపాధ్యాయులు అన్నే లక్ష్మీకుమారి, సైన్స్ టీచర్స్ వై నాగలక్ష్మి (ఫిజిక్స్), డి విజయలక్ష్మి (జీవశాస్త్రం), సంస్కృత ఉపాధ్యాయులుజి.వి సత్యప్రసాద్ , పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం ఎప్పుడో చెప్పండి?

మొవ్వ మండల పరిషత్ సమావేశంలో అధికారులను నిలదీసిన సర్పంచ్‌లు

ప్రజాశక్తి -మొవ్వ

గత సమావేశాల్లో అధికారుల దృష్టికి తెచ్చిన గ్రామాల్లోని ప్రజా సమస్యలు నేటికీ పరిష్కారం కాకపోవటంపై పలువురు సర్పంచులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మొవ్వ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కొండేటి ఇందిర అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా మొవ్వ సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు మాట్లాడుతూ నరసంపాలెం రోడ్డులో నాలుగు

స్తంభాలు పడిపోతే వైర్లు తొలగించిన అధికారులు నేటికీ వాటిస్థానంలో కొత్త స్థంబాలు ఏర్పాటు వేయకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. కనీసం ప్రాదాన్యతా సమస్యలు కూడా తీర్చలేకపోతే ప్రజలకు ఏమి సమాధానం చెప్పుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను నిలదీశారు. పని తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవల గ్రామాల్లో కుక్కలు, కోతులు బెడద ఎక్కువగా ఉందని వాటిపై చర్యలు తీసుకోవాలని పెడసనగల్లు సర్పంచ్ కైతేపల్లి అన్నామణి కోరారు. కుక్క కాటు ఇంజక్షన్లు,అవసరమైన మందులు పీహెచ్సీలలో అందుబాటులో ఉంచాలని సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో అధిక శాతం వరికుప్పల నూర్పిడీ పనులు పూర్తి కాలేదన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిలిపివేశారన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను పునరుద్ధరించాలని కాజ-1వ సిగ్మెంట్ ఎంపిటిసి సభ్యురాలు పేకేటి వెంకటలక్ష్మి కోరారు. జగనన్న కాలనీలో ఇల్లు నిర్మించుకుంటున్న డ్వాక్రా గ్రూప్ మహిళలకు రూ.లక్ష మంజూరు చేస్తామని చెప్పి సంవత్సరాలు గడిచినా ఇంతవరకు రాలేదని ఎప్పుడు విడుదల చేస్తారని వేములమడ సర్పంచ్ సీతారామయ్య వెలుగు ఎపిఎంను ప్రశ్నించారు.ఇదే సమయంలో ఎంపీటీసీ సభ్యులు చలమలశెట్టి ఆంజనేయులు మాట్లాడుతూ లేఅవుట్లలో మెరక లేకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారనీ, మెరక పనులు ఎప్పుడు చేపడతారని హౌసింగ్ అధికారులను ప్రశ్నించారు. మొవ్వ పీహెచ్.సిలో గత వైద్యాధికారి డాక్టర్ శౌంఠి శివరామకృష్ణారావు కరోనా సమయంలో కూడా విస్తృతమైన సేవలు అందించి ఆసుపత్రికి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చారని కొనియాడారు. ఆయన స్థానంలో కొత్తగా వచ్చిన డాక్టర్ వేదరాజును కూడా ఆయన మాదిరిగానే సేవలందించాలని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కందుల కోటేశ్వరరావు సూచించారు. పీహెచ్సి లో 24 గంటల సేవలు కొనసాగిస్తూ క్వాలిఫై అయిన వైద్య సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిలిపివేసిన అవనిగడ్డ - విజయవాడ ఎక్స్‌ప్రెస్ బస్ సర్వీసులను పునరుద్దరించాలని, రాత్రి ఎనిమిది గంటల తర్వాత గుడివాడ నుండి బస్ సర్వీస్ ఎర్పాటు చేయాలని కోరారు. పలువురు అధికారులు తమ శాఖల ప్రగతినివేదికలను సమావేశం దృష్టికి తెచ్చారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి పార్వతి, ఎంపీడీవో జి.సుధా ప్రవీణ్, తహశీల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టైలర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

టైలర్స్ డే వేడుకలు జిల్లావ్యాప్తంగా పలుచోట్ల మంగళవారం ఘనంగా జరిగాయి. గుడివాడ : దర్జీల నేర్పరితనంతో రూపొందించిన వస్త్రాలతోనే వ్యక్తి అంద చందాలు బయటపడతాయని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. మంగళవారం టైలర్స్‌డే వేడుకలను టైలర్స్ వర్కర్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక టైలరింగ్ స్ట్రీట్‌లో ఘనంగా నిర్వహించారు. టైలర్స్ జెండాను ఎన్ఆర్ఐ వెనిగండ్ల రాము ఆవిష్కరించారు. అనంతరం స్థానిక ఎన్‌జీవో హుమ్‌లో సభను నిర్వహించారు. తొలుత మిషన్‌ను కనిపెట్టిన విలియమ్స్ హెూవే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైసిపి పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, స్టేడియం కమిటి ఉపాధ్యక్షుడు పాలేటి చంటి, టైలర్స్ వర్కర్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు లంకపల్లి లాజర్, కార్యదర్శి ఎం.డి చాన్‌బాషా, ఎం.మంగరాజు, నాయకులు రసూల్ బేగ్, షయ్యద్ గఫర్, ఎ.సాంబశివరావు, సిహెచ్, జోషి, రిజ్వాన్, ఎం.వెంకటేశ్వరరావు, సిహెచ్ సత్యనారాయణ, వి.నరసింహారావు, ఆర్‌సిపి రెడ్డి, పలువురు దర్జీలు పాల్గొన్నారు. **గన్నవరం(హనుమాన్ జంక్షన్) :** హనుమాన్ జంక్షన్ కూడలిలో కుట్టు మిషన్ రూపకర్త విలియమ్స్ హావే చిత్రపటానికి పూలమాలవేసి టైలర్స్ నివాళులర్పించారు. అనంతరం హనుమాన్ జంక్షన్ ట్రైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు జెండాను ఎగురవేశారు. గన్నవరంలో కుట్టు మిషన్ రూపకర్త విలియమ్స్ హావే చిత్రపటానికి పూలమాలవేసి టైలర్స్ నివాళులర్పించారు. అనంతరం గన్నవరం ట్రైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు మల్లికార్జున శ్రీనివాసరావు దర్జాగా ఉండే దర్జీలు నేడు జీవనోపాధి కరువై ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉందన్నారు. అలాంటి వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. టైలర్లు సుబ్బారావు, రాజా, బాపులాల్, నాని, ఏసు, డేవిడ్, డి సి హెచ్ కృష్ణ, ఎం.బాలయ్య, మాలాద్రి, చిత్రగోపాల్, శీను, ఈశ్వరరావు, వెంకట్రావు, టి.వెంకట్రావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. **బంటుమిల్లి :** బంటుమిల్లి టైలర్స్ యూనియన్ ప్రెసిడెంట్‌గా పట్టుపు నాని, వైస్ ప్రెసిడెంట్ గా ఎండి నవాబ్ జానీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరిశెట్టి నాగేశ్వరావు, లంకదాసుల అజయ్ ఘోష్, టైలర్లు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్‌లో

గుడివాడలో

నేడు పలు భవనాలకు ప్రారంభోత్సవం

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ మండల పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు బుధవారం ప్రారంభిస్తారని తెలిపారు. ఉదయం 10 గంటలకు కొత్తపేట రోడ్ లోని అవనిగడ్డ ఐదు గ్రామ సచివాలయ భవనం ప్రారంభం అదేవిధంగా లంకమ్మ వాన్యంలో నూతనంగా నిర్మించిన అవనిగడ్డ కు చెందిన రెండు గ్రామ సచివాలయ భవనాలు ప్రారంభోత్సవం చేస్తారు. అనంతరం డిఎస్పి కార్యాలయం మేనక నిర్మించిన అవనిగడ్డ మూడు గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించి సభా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

జిల్లా గ్రీవెన్స్, బిసి సెల్ అధ్యక్షులకు సన్మానం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మచిలీపట్నం 28వ డివిజన్‌లో సకినా ఫంక్షన్ హాలులో డివిజన్ ఇంచార్జ్ షేక్ మొహమ్మద్ సాహెబ్ ఆధ్వర్యంలో పేర్ని వెంకటరామయ్య (నాని) ఆశీస్సులతో సన్మానం జరిగింది. జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులుగా కరార్ మూసవి, కృష్ణా జిల్లా బీసీ సెల్ అధ్యక్షులుగా ఏ వి ఎన్ మూర్తి యాదవ్ పదవులు అలంకరించిన సందర్భంగా వారిని యువ నాయకులు పేర్ని కిట్టు ,పట్టణ అధ్యక్షులు షేక్ సిలార్ దాదా చేతుల మీదుగా 28వ డివిజన్ కుటుంబ సభ్యుల మధ్య పూలమాలలతో దుశ్శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ అచ్చేబా, అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ బొర్రా విఠల్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పల్లపోతు సుబ్రహ్మణ్యం, మీర్ నజాఫ్ అలి, జలీల్ , కార్పొరేటర్లుమీర్ అస్గర్ అలీ, ఎండీ రఫీ, 28వ డివిజన్ వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బాల మేధావులు

- ఆకట్టుకున్న విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలు
- ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

జగ్గయ్యపేటలో...

తాడిగడపలో...

పెనుగంచిప్రోలులో...

మైలవరంలో...

విద్యాధరపురంలోని జిఎన్ఆర్ఎంసి హైస్కూల్లో సి.వి.రామన్‌కు నివాళి

ప్రజాశక్తి-భవానీపురం: జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు మంగళవారం ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. విద్యాధరపురంలోని జిఎన్ఆర్ఎంసి హైస్కూల్లో అమరావతి బాలోత్సవం ఆధ్వర్యంలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. అమరావతి బాలోత్సవం ప్రధాన కార్యదర్శి రామిశెట్టి కొండలరావు సైన్సు ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్, సైన్స్‌పై వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వం పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ప్రకృతినే ప్రయోగశాలలుగా చేసుకొని, సైన్సు పట్ల మంచి విజ్ఞానాన్ని సంపాదించి గొప్ప శాస్త్రవేత్తలుగా తయార కావాలని సైన్సు రిసోర్స్ పర్సన్ ఆర్. వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభలో సైన్స్ రిసోర్స్ పర్సన్ ఆర్.వెంకటేశ్వర్లు, జెవివి రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాస్ పాల్గొని సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రవేత్తలు కావాలంటే ముందుగా పరిశోధనలు చేయాలన్నారు. విద్యార్థులు మ్యూజియంలను చూడటం ద్వారా సైన్సు పట్ల పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చున్నారు. టెక్స్‌బుక్‌లకే పరిమితం కాకుండా సైన్సుపై ప్రయోగాలు, పరిశోధనల ద్వారా మంచి విజ్ఞానాన్ని సముపార్జించవచ్చున్నారు. కె.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రశ్నించేతత్వం అలవర్చుకుంటే సమాధానం దొరుకుతుందన్నారు. జిఎన్ఆర్ పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, సైన్సు టీచర్లు పి.జ్యోతితల్లి, లక్ష్మీనారాయణ, మైలవరపు దుర్గారావు, అమరావతి బాలోత్సవం సహాయ కార్యదర్శి రవీంద్ర, బాధ్యులు పి.ఐజాక్ న్యూటన్, ఎ.వి.రామరాజు, నరసింహారావు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రజిని, పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఎడ్యుకేషన్:** తాడిగడప జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన సైన్సు విజ్ఞాన ప్రదర్శన సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. ప్రదర్శనను డిసిఇబి డైరెక్టర్ దేవానందరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించేందుకు సైన్సు ప్రదర్శనలు దోహదం చేస్తాయన్నారు. ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చక్కగా వివిధ నమూనాలతో సైన్సు ప్రదర్శనను ఏర్పాటు చేశారని ఈసందర్భంగా చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. తాడిగడప మునిసిపల్ కమిషనర్ ఎన్.ప్రకాశరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్సు పట్ల ఆసక్తి పెంచేందుకు ఇటువటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఎన్. కనకదుర్గ, సైన్సు ఉపాధ్యాయులు మాగంటి శ్రీనివాసరావు, ఎన్.శాంతిశ్రీ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-విజయవాడ రూరల్:** నున్న చైతన్య పాఠశాలలో సైన్సు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు 150కి పైగా సైన్సు ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో చైతన్య విద్యా సంస్థల ఆర్ఐ నరేంద్ర, ప్రిన్సిపల్ కిరణ్, ఎజిఎం మురళీకృష్ణ, కుమార్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మైలవరం:** స్థానిక ఎల్‌బిఆర్‌సి కళాశాల, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు సైన్స్ నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. మానవ శరీరంలోని అవయవాల పనితీరు, నీటితో విద్యుత్ ఉత్పత్తి చేసే విధానం, ట్రాఫిక్ నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ తదితర విషయాలపై చేసిన నమూనాలు పలువురిని ఆకట్టుకున్నాయి. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** ధర్మవరప్పాడు తండా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు లాహోరి హనుమంతు, టివి సుజాత, ఆరోగ్య మేరి, వసంత, పర్చా లక్ష్మణరావు పాల్గొన్నారు. పట్టణంలోని చేగు విద్యాలయంలో సైన్స్ డేను ప్రిన్సిపాల్ ఆర్.నరసింహారావు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ముక్త్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయులు అజ్మీర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 20 మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో తమ ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అర్ఎన్ ప్రసాద్, కె.కరుణాకర్, బుజ్జిబాబు, బాలకృష్ణ, నరసింహారావు పాల్గొన్నారు. శ్రీ చైతన్య పాఠశాలలో క్విజ్, వ్యాసరచన పోటీలు, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.లావణ్య, ఎజిఎం మురళీకృష్ణ, వినోద్, డీన్ వి.కృష్ణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు:** స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రధానోపాధ్యాయురాలు జలజ పరిశీలించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు ముక్కా సత్యనారాయణ, పొడుగు శ్రీనివాసరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టరు ఇందిరా దేవి విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను సందర్శించి అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ పూర్ణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ:** పట్టణంలోని శ్రీ గౌతమ హైస్కూల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ఫెస్ట్‌ను నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు పరిశోధనలను ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ డైరెక్టర్ సరికొండ రవీంద్రబాబు, ప్రిన్సిపల్ సరికొండ అఖిల్, ఉపాధ్యాయులు ఎస్.కె కరిముల్లా, పాకాలపాటి కిరణ్, దొంతమాల చంద్రశేఖర్, తోటకూర కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-సింగ్‌నగర్:** ఎకెటిపి మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంగిశెట్టి శ్రీనివాసరావు, విద్యా కమిటీ చైర్మన్ ఆర్.శ్రీనివాసరావు, హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ అధ్యక్షులు టి గిరిబాబు, సెక్రటరీ మామిడి శ్రీనివాసరావు, సభ్యులు బి గణేష్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గంపలగూడెం:** స్థానిక కేజీబీవీ పాఠశాలలో జరిగిన ప్రదర్శనలో ప్రిన్సిపల్ మోక్షగుండం వెంకటలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థినుల సృజనాత్మకతను వెలికితీసి వివిధ వస్తువులను తయారు చేయించినట్లు వివరించారు. అనంతరం సైన్సు ఉపాధ్యాయులు శ్రీలక్ష్మి, కె.కమలను సత్కరించారు. **ప్రజాశక్తి-తిరువూరు:** తిరువూరు పట్టణంలో గీతమ్స్, సిద్ధార్థ, నాగార్జున, శ్రీనిధి ప్రయివేట్ పాఠశాలల, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, ఎర్రమాడు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎగ్జిబిషన్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి సిహెచ్.రామకృష్ణారావు ఎగ్జిబిషన్ ప్రదర్శనలను సందర్శించి విద్యార్థులను అభినందించారు.

నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలి : కలెక్టర్

ప్రజాశక్తి-వన్‌టౌన్: శాస్త్రీయ పరిజ్ఞానంతో నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని, భావి శాస్త్రవేత్తలుగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. జాతీయ శాస్త్రీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం వన్‌టౌన్‌లోని కెబిఎన్ కళాశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ డే ఉత్సవాలను కలెక్టర్ ప్రారంభించి మాట్లాడుతూ ప్రాథమిక దశ నుండే విద్యార్థులలో సైన్స్ పట్ల ఆశక్తి కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా శాస్త్ర సాంకేతిక రంగాలు నానాటికి అభివద్ధి చెందుతున్నాయన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో శాస్త్రజ్ఞుల పాత్ర వెలకట్టలేనిదన్నారు. ఎంతో మంది గొప్ప శాస్త్ర వేత్తల ఆవిష్కరణల ద్వారా వైద్య ఆరోగ్య విజ్ఞాన రంగాలలో ఉత్తమ ఫలితాలను నేడు అనుభవించగలుగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు, అధ్యక్షులు టి.శేషయ్య, కార్యదర్శి టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులకు సైన్సు పుస్తకాలను బహుమతిగా అందజేస్తున్న కలెక్టర్

పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలి : జెవివి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: జాతీయ సైన్సు దినోత్సవం సందర్భంగా కొండపల్లి మున్సిపాలిటీలో మంగళవారం క్రాంతి హైస్కూల్లో జన విజ్ఞాన వేదిక కొండపల్లి శాఖ ఆధ్వర్యంలో సైన్సు ఎగ్జిబిషన్ నిర్వహించారు. జనవిజ్ఞాన వేదిక 35వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెవివి పతాకాన్ని జెవివి సీనియర్ నాయకులు పెట్ల కామేశ్వరరావు ఎగురవేశారు. అనంతరం విశ్వ శ్రేయస్సు కోసం శాస్త్ర విజ్ఞానం అనే అంశంపై కె శ్రీనివాస్ మాట్లాడుతూ 1950 నుండి 1975 వరకు సైన్సు ప్రగతి బాగా జరిగిందన్నారు. అటు తరువాత సైన్సు అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడంతో అభివృద్ధి కుంటుపడిందన్నారు. విద్యారంగంలో సైన్సు పరిశోధనలకు ప్రాధాన్యత పెంచాల్సిన అవశ్యకత ఉందన్నారు. విద్యార్థులు బాల శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. ఈ సందర్భంగా క్రాంతి విద్యార్థులు వివిధ రకాల సైన్సు ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మాజీ సర్పంచ్ వెనిగళ్ల అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

మానవ మనుగడకు శాస్త్ర సాంకేతిక రంగాలే ఆధారమని డాక్టర్ మోహన్‌రావు ట్రస్ట్ హస్పిటల్ అధినేత మామిడి శీతారామారావు తెలిపారు. స్థానిక డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల ఆవరణలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్లు, జెవివి కొండపల్లి శాఖ ఆధ్వర్యంలో జాతీయ సైన్సు దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శీతారామారావు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగ అభివృద్ధికి బడ్జెట్ పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎస్.మహబాష, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు మస్తాన్‌వలి, జాఫర్ సాదిక్, నాగుల్‌మీరా పాల్గొన్నారు. సెయింట్ జేవియర్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలోజరిగిన కార్యక్రమంలో ఎంఇఒ పుష్పలత, పాఠశాల చైర్మన్ లయన్ టి.అర్జున్‌రావు, కరస్పాండెంట్ టి.ప్రవీణ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీనివాస్, చిత్రంలో మురళీ తదితరులు

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 5
బుధవారం 1 మార్చి 2023

కూచిపూడిలో గ్రామోత్సవం

ప్రజాశక్తి - మొవ్వ

నాట్యాచార్యులు ఇలవేల్పు బాలా త్రిపుర సుందరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాల్లో భాగంగా

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న పాలకమండలి ప్రతినిధులు

మంగళవారం కూచిపూడిలోని శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. వేద పండితులు పూర్ణదీక్షపరులు రాళ్లపల్లి ఆంజనేయ శాస్త్రి, రిత్విఃకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రుద్ర హోమాన్ని నిర్వహించారు. బాలా త్రిపుర సుందరి, రామలింగేశ్వర స్వామి, చండీశ్వర విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు. తూర్పుగోదావరి జిల్లా తుని తపోవనం పీఠాధిపతులు శ్రీ సచ్చితానంద సరస్వతి స్వామి పర్యవేక్షణలో రుత్వికులు విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా బుధవారం జరపనున్నట్లు దేవాలయ పాలక మండలి కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు.

నేరాల నిరోధానికి సిసి కెమెరాలు దోహదం : సిఐ

ప్రజాశక్తి పెడన

నేరాల నిరోధానికి, నేరస్తులను పట్టుకోవటానికి అధునాతమైన సిసి కెమెరాలు ఎంతగానో దోహద పడతాయని బందర్ రూరల్ సిఐ ప్రసన్న వీరయ్య గౌడ్ అన్నారు. పట్టణ పరిధిలోని వివిధ వార్డుల్లో మంగళవారం ఆయన పర్యటించారు. పెరుగుతున్న నేర ప్రవృత్తిని అరికట్టే దిశగా నేరం చేసిన నేరస్తులను వెంటనే పట్టుకునేందుకు వీలుగా సిసి కెమెరాల ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. ప్రతి వీధికి రెండు లేదా మూడు సీసీ కెమెరాలు ప్రజలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ మేరకు పట్టణంలోని సచివాలయాలను సందర్శించి ప్రజలకు అర్థమయ్యే విధంగా సీసీ కెమెరాలకు ఆవశ్యకతను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిందిగా ఆయన కోరారు.

సిసి కెమెరాలపై అవగాహన కల్పిస్తున్న సిఐ ప్రసన్నవీరయ్యగౌడ్

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత : మంత్రి

ప్రజాశక్తి-పెడన

సమస్యల పరిష్కారానికి, సంక్షేమ పథకాల అమలు తీరుకు సంబంధించి ప్రతి ఒక్కరినీ కలిసేందుకు, వారి యోగ క్షేమాలతో పాటు ఇతర ఆర్థిక ప్రయోజనాల విషయమై వివరించేందుకు ఉద్దేశించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని,

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి జోగి రమేష్

ముందుకు వెళ్లాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం మధ్యాహ్నం పెడన పట్టణం 4 వ సచివాలయ పరిధిలోని 11 వ వార్డు బైపాస్ రోడ్డు పక్కన 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం మంగళవారం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మూడు సంవత్సరాల తొమ్మిది నెలల పాలనాకాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న పథకాలను వివరించారు. వారికి బుక్‌లెట్లు పంపిణీ చేశారు. స్థానికంగా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని పలువురిని అడిగి మంత్రి జోగి రమేష్ స్వయంగా తెలుసుకున్నారు. వైయస్ఆర్‌సిపి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలతో తాము పొందిన లబ్ధి గురించి పలువురికి తెలిపారు. తమకు ఎంతో మేలు చేస్తున్న ఈ ప్రభుత్వానికి తాము అండగా ఉంటామని పెడన టౌన్ 11 వ వార్డు ప్రజలు చెబుతున్నారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ ప్రజలతో మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక లబ్ధిని వినియోగించుకుని, సమాజంలో గౌరవంగా బతకాలన్నారు. అవినీతి, లంచగొండితనానికి ఆస్కారం లేని తమ ప్రభుత్వాన్ని మరోసారి దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెడన టౌన్ వైసిపి కన్వీనర్ బండారు మల్లికార్జునరావు, వైస్ చైర్మన్ మహమ్మద్ ఖాజా, కౌన్సిలర్లు బళ్ళా గంగయ్య, బాబూలాల్, పెడన ఎఎంసి చైర్మన్ గరికిపాటి రామానాయుడు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కటకం ప్రసాద్, పెడన సచివాలయాల కన్వీనర్ మతిన్ ఖాన్, కో ఆప్షన్ మెంబర్ వీరంకి నరసింహారావు, కోడూరు నాగ కుమార్, కోడూరు శ్రీను, తహసీల్దార్ మధుసూధనరావు, మున్సిపల్ కమిషనర్ ఎ.అంజయ్య, స్థానిక ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ఎఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలతో మెరుగైన ఉపాధి అవకాశాలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ప్రోగ్రామ్ గురించి సమగ్ర అవగాహన కల్పించాలని, చిన్న, మధ్యతరహా పరిశ్రమల యూనిట్లు విరివిగా స్థాపించటానికి, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు వినియోగించుకొనేలా చూడాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్‌పోర్ట్స్ ప్రమోషన్ కమిటీ సమావేశానికి ఆయన

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

అధ్యక్షత వహించి మాట్లాడారు. జిల్లాలో బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా చదువుకున్న నిరుద్యోగ యువతను గుర్తించి గ్రూపులుగా చేసి వారికి ఆసక్తిగల రంగాల్లో చిన్న, మధ్యతరహా పరిశ్రమల యూనిట్లు విరివిగా స్థాపించటానికి కృషి చేయాలన్నారు. పీఎంఈజీపీ కింద జిల్లాలో రూ.4.51 కోట్లతో 104 యూనిట్ల స్థాపన లక్ష్యం కాగా ఇప్పటి వరకు 88 యూనిట్లు మంజూరు చేశామన్నారు. రూ.2.46 కోట్లు సబ్సిడీగా మంజూరు చేసినట్లు తెలిపారు. సింగిల్ విండో డెస్క్ ద్వారా వివిధ పరిశ్రమల స్థాపనకు వచ్చిన దరఖాస్తులు పరిశీలించి సంబంధిత శాఖలు అనుమతులు వేగంగా మంజూరు చేయాలన్నారు. జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల 30 యూనిట్లకు విద్యుత్ రాయితీ, వడ్డీ రాయితీ, పెట్టుబడి రాయితీ, అమ్మకపు పన్ను రాయితీగా మొత్తం రూ.1.88 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ ఆర్. వెంకట్రావ్, ఏపీ ఎంఎస్ఎంఈ డవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ జి.వరలక్ష్మి, కమిటీ సభ్యులు ఎల్డీఎ సాయిరామ్, ఏపీఐఐసీ జెడ్ఎం సీతారామ్, ఏడీ మార్కెటింగ్ ఎల్. నిత్యానందం, సోషల్ వెల్ఫేర్ డీడీ సరస్వతి, జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్రరావు, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, కాలుష్య నియంత్రణ మండలి, రవాణా శాఖల అధికారులు పాల్గొన్నారు.

బెరాకా మినిస్ట్రీస్ సేవలు అభినందనీయం

డిఆర్‌ఒ ఎం.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఆపదలో ఉన్న వారికి అపన్నహస్తం అందించడంలో మచిలీపట్నం బెరాకా మినిస్ట్రీస్ సేవలు అభినందనీయమని జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వర్లు కొనియాడారు. బెరకా మినిస్ట్రీస్

ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న డిఆర్‌ఒ వెంకటేశ్వర్లు, కిరణ్‌పాల్

వారి ఆధ్వర్యంలో మచిలీపట్నం నియోజకవర్గం పరిధిలో ముగ్గురికి ఇంటి నిర్మాణం కోసం సుమారు రు. 5,20,375 ఖరీదు చేసే సామాగ్రిని మంగళవారం జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు చేతులు మీదుగా లబ్ధిదారులకు అందించారు. ఆదర్శనగర్‌కు చెందిన బాబు, ఒకరికి బ్రెయిన్ ఆపరేషన్ కోసం వైద్య చేయూత నిమిత్తం రూ.12 వేలు చెక్కు అందజేశారు. ఆయన కుమారుడు మరణించగా ఇల్లు గడవడం కూడా చాలా ఇబ్బందిగా ఉన్న వృద్ధులైన తల్లి తండ్రులకు, పమిడిముక్కల మండలంలో నలుగురు ఉన్న కుటుంబంలో ముగ్గురు ప్రత్యేక అవసరతలు గలవారికి, మూడు నెలలకు సరిపడా, బియ్యం, వంట నూనె, సరుకులు, ఇతర 10 రకాల సరుకులు ఒక్కొక్కరికి రూ5,000 చెక్కు అందజేశారు. రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకుని 'స్పందన' ఇతర పనుల కోసం కలెక్టరు వారి కార్యాలయానికి వచ్చే వారి దాహార్తి తీర్చడానికి, 2 వాటర్ డిస్పెన్సర్ అందించారు. ఈ కార్యక్రమంలో బెరాకా మినిస్ట్రీస్ ప్రెసిడెంట్ బిఎస్ కిరణ్ పాల్, ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగిశెట్టి డానియల్, ఇసి మెంబర్ సూరత్ ప్రసాద్, ఆకూరి ప్రభు దేవా పాల్గొన్నారు.

నర్సింగ్ విద్యార్థినికి వంశీ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-గన్నవరం

ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్‌లో దానగుణం మెండుగా ఉందని గన్నవరం మాజీ వైస్ ఎంపీపీ గొంది పరంధామయ్య అన్నారు. మంగళవారం గన్నవరం నియోజకవర్గ

ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న వైసిపి నాయకులు

వైసీపీ కార్యాలయంలో బాపులపాడు మండల కేంద్రమైన బాపులపాడుకు చెందిన పేద విద్యార్థిని ప్రతిపాటి ఇందు నర్సింగ్ చదువు కోసం ఎమ్మెల్యే వంశీ ఇచ్చిన రూ.20వేల ఆర్థిక సహాయాన్ని వైసీపీ నాయకులు ఆమెకు అందజేశారు. వైసిపి మండల కన్వీనర్ కైలే శివకుమార్ మాట్లాడుతూ డాక్టర్ సి.శోభనాద్రి సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, చిన్నవుటపల్లిలో విద్య (బిఎస్‌సి) 3వ సంవత్సరం చదువుతున్న ఇందుకు ఆర్థిక సహాయం చేసి ప్రోత్సహించారని చెప్పారు. కళాశాల ఫీజు కింద రూ.27,600 కట్టాలని, సహాయం చేయమని ఎమ్మెల్యే వంశీని ఆమె వేడుకుందని తెలిపారు. సర్పంచ్ పల్లపోతు జాన్ ప్రకాష్, వైసిపి నాయకులు తవ్వా హేమేశ్వరనరసింహా మూర్తి, పందు నాగార్జున, యూత్ నాయకుడు నక్కా పవన్ కుమార్, మెరుగుమాల శ్రీనివాస్, కొత్తూరు ఫణి పాల్గొన్నారు.

చేనేత కార్మిక సంఘం ధర్నా

ప్రజాశక్తి-పెడన

రాష్ట్ర బడ్జెట్లో చేనేత పరిశ్రమకు రూ.2000 కోట్లను కేటాయించాలని కోరుతూ ఏపి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా జిల్లా సంఘం ఆధ్వర్యంలో పెడన పట్నంలోని 9వ సచివాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఏపి చేనేత కార్మిక సంఘం జిల్లా

ధర్నాలో పాల్గొన్న చేనేత కార్మికులు

కార్యదర్శి గోరు రాజు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు వైఎస్ జగన్మోహనరెడ్డి పాదయాత్ర సమయంలో చేనేత సమస్యలను తమ సంఘం ఆధ్వర్యంలో తీసుకెళ్లామని గుర్తుచేశారు. అధికారంలోకి రాగానే చేనేత పరిశ్రమకు రూ.2000 కోట్లు కేటాయిస్తానని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి చేనేత కార్మికునికిడికి రూ.24 వేలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. తీరా పథకం అమలు చేసేటప్పుడు అత్యంత హీనమైన స్థితిలో ఉన్న చేనేత కార్మికుడు పెద్ద వర్గాన్ని విస్మరించడం బాధాకరమన్నారు. చేనేత సహకార సంఘాలకు రావాల్సిన బకాయిలను ఇవ్వకుండా చేనేత సంఘాలు మూతపడే స్థితికి చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సహకార సంఘాల ద్వారా తయారయ్యే చేనేత ఉత్పత్తులకు రిబేటు సౌకర్యం కల్పించి బలోపేతం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. సిఐటియు నాయకులు పంచల నరసింహారావు మాట్లాడుతూ ఆనాడు కాంగ్రెస్ పార్టీ హయాంలో చేనేత పరిశ్రమకు రూ.3800 కోట్లను కేటాయించిందన్నారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.5000 కోట్లను కేటాయిస్తామని చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. కేంద్రం కూడా మొండిచేయే చూపించారు అనంతరం ఏడు రకాల డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సచివాలయ సూపర్‌వైజర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వాసా గంగాధర్ రావు, పి.మధుసూదనరావు, ఎస్.మూర్తి రాజు, ఎన్.చంద్రశేఖ ,గోరు లక్ష్మీ, ఉట్ల పేరలింగం, తిప్ప శ్రీనివాస్, తిరువీధుల బాపనయ్య, పొన్నా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

భౌభౌలతో బెంబేలు

(మొదటి పేజీ తరువాయి)

గాయపడిన చిన్నారులను పరామర్శిస్తున్న సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు, సిపిఎం నాయకులు ఎస్.సుబ్బారెడ్డి, కాంతారావు

వెంటాడి తీవ్రంగా గాయపరిచాయి. నజీరుల్లాపై కుక్కలు పడి తొమ్మిది చోట్ల గాయపర్చాయి. చిన్నారి జస్సికాను మెడమీద తీవ్రంగా గాయాలపాలు చేశాయి. దీంతో వెంటనే కుటుంబ సభ్యులు ప్రభుత్వాస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. కుక్కల బెడద ఎక్కువగా ఉందని నగర పాలక సంస్థ అధికారులకు చెప్పినా పట్టించుకునే పరిస్థితి కనిపించడంలేదని కుటుంబ సభ్యులు వాపోయారు. వీధి కుక్కలు రోజురోజుకూ పెరిగిపోవడంతోపాటు ఏ వీధిలో చూసినా గుంపులు గుంపులుగా చేరి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి. రోడ్లపై యధేచ్ఛగా సంచరిస్తుండటంతో నగరవాసులు బెంబేలెత్తిపోతున్నారు. రాత్రయిందంటే చాలు రోడ్డుపై ప్రయాణించేవారి వెంటపడి కరుస్తున్నాయని భయాందోళనలు చెందుతున్నారు.

కౌన్సిల్‌లో సభ్యులు ప్రశ్నించినా నియంత్రణ నిల్

ప్రతి వీధిలో కుక్కల బెడద ఎక్కువుగా ఉందని, వాటి నియంత్రణకు అధికారులు ఏం చర్యలు తీసుకుంటున్నారని ఇటీవల జరిగిన విజయవాడ నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో నగర పాలక సంస్థ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ (విఎఎస్) డాక్టర్ ఎ.రవిచంద్‌ను అధికార వైసిపి ఎంఎల్‌ఎ మల్లాది విష్ణు దగ్గర నుంచి పార్టీలకతీతంగా కార్పొరేటర్లు నిలదీశారు. నగరంలో వీధి కుక్కల సంఖ్య, వాటి నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై ఆయన కాకిలెక్కలు చెబుతున్నారని ఆగ్రహించారు. వీధి కుక్కల నియంత్రణకు పలు చర్యలు తీసుకుంటున్నా వాటిని ఆదరిస్తున్న వారి దగ్గర నుండి సమస్య ఎదురవుతోందని విఎఎస్ వివరించడం గమనార్హం. నగరంలో సుమారు 30 వేల వీధి కుక్కలు ఉండొచ్చని మంగళవారం తనను కలిసిన మీడియాతో విఎఎస్ డాక్టర్ రవిచంద్ వివరించారు. కానీ ప్రతి వీధిలో డజన్ల కొద్దీ కుక్కలు స్వైర విహారం చేస్తూ రాత్రినక, పగలనక ప్రజలను గాయపరుస్తున్న ఘటనలు సర్వసాధారణంగా మారాయి. సింగ్‌నగర్లోని కుక్కల నియంత్రణ ఆపరేషన్ల కేంద్రం సరిగా పని చేయకపోయినా దానిని పట్టించుకునే నాధుడే కనిపించడం లేదు. అంతేగాక కుక్క కాటు చికిత్సకు ఉపయోగించే రేబిస్ వ్యాక్సిన్ కూడా అందుబాటులో లేదని తెలిసింది. రోజువారీగా వీటిని అదుపులోకి తీసుకొని కుక్కల నియంత్రణ ఆపరేషన్లు చేసి, ఐదు రోజులపాటు సంరక్షణ బాధ్యత చూసి, ఎక్కడ వాటిని పట్టుకున్నారో అదే సెంటర్లో వదిలి వేయాల్సి ఉన్నా...ఆచరణలో మాత్రం ఆ దిశగా తీసుకుంటున్న చర్యలు శూన్యం. అంతేగాక ఇటీవల కాలంలో వీధి కుక్కలు పలు రకాల జబ్బులకు గురై తీవ్రంగా కుషించిపోతున్నాయి. వీటి నియంత్రణకు నిధులు దగ్గర నుంచి సిబ్బంది కొరత, పర్యవేక్షణ, నియంత్రణ ఆపరేషన్లు సక్రమంగా జరగకపోవడం వంటి కారణాలతో నగరంలో పెద్దఎత్తున వీధి కుక్కలు పెరిగిపోతున్నాయి.

పెట్రోగుతున్న ఇసుక మాఫియా

(మొదటి పేజీ తరువాయి)

జరుపుతున్న గుత్తేదారులు, లారీ యజమానులకు మద్దతుగా నిలుస్తున్నారు. అంతేగాక లారీలను అడ్డగిస్తే కేసులు నమోదు చేస్తామని ప్రజలను బెదిరిస్తున్నారు. లారీలను అడ్డగిస్తే హుటాహుటిన పోలీసులు వచ్చి లారీల అనుమతి పత్రాలు పరిశీలించకుండా, అక్రమాలను అడ్డగిస్తూ ప్రశ్నిస్తున్న యువకులను బెదిరించే ధోరణిలో వీడియోలు తీస్తున్నారని యువకులు వాపోతున్నారు. వారం రోజుల క్రితం గని ఆత్కూరు గ్రామ పరిధిలో కష్ణానది నుండి తెలంగాణాకు ఓవర్ లోడ్‌తో ఇసుక రవాణా చేస్తున్న లారీలను అధికార పార్టీ నాయకుడే అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు వెంటనే రంగ ప్రవేశం చేసి ఇసుక లారీలను అడ్డుకుంటే కేసులు నమోదు చేసి స్టేషన్లో వేస్తామని ఓ పోలీసు అధికారి బెదిరించారని తెలిసింది. దీంతో మనస్తాపం చెందిన ఆ సీనియర్ నాయకుడు వైసిపి పెద్దల తీరుపై గుర్రుగా ఉన్నట్లు తెలిసింది. ఈ ఇసుక మాఫియా వెనుక అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ప్రత్యక్షంగా ఉండటం వల్లనే, ఎక్కడ ఏ గ్రామంలో ఇసుక లారీలను ఆపినా వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మంగళవారం కంచికచర్ల మండలం పెండ్యాల ర్యాంపు పేరుతో నందిగామ మండలం కంచల సమీపంలో మున్నేరు నుండి ఇసుక రవాణా చేస్తున్న లారీలను ఆ గ్రామస్తులు అడ్డుకున్నారు. అనుమతుల్లేకుండా ఓవర్ లోడ్‌తో ఇసుక లారీలు కంచల రోడ్డుపై తిరగటం వల్ల రోడ్డు ధ్వంసమవుతోందని గ్రామస్తులు వాపోతున్నారు. కంచల నుండి ప్రతిరోజూ తెల్లవారుజామున ఈరోడ్డు గుండా ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళుతున్నామని ద్విచక్ర వాహనాలు, సైకిళ్లపై ఆకుకూరలు అమ్ముకునేందుకు చిరువ్యాపారులు ఆందోళన చెందుతున్నారు.

ఇసుక లారీలు

సైన్స్ ప్రదర్శనలో 'శ్రీ చైతన్య టెక్నో' విద్యార్థుల ప్రతిభ

విస్సన్నపేట : జాతీయ సైన్స్ డే సందర్భంగా విస్సన్నపేట మండలంలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో సైన్స్ డే నిర్వహించారు. విస్సన్నపేట శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో ఆరో తరగతి విద్యార్థులు విసంపల్లి మేఘన, కొమ్ము తేజశ్రీ వాటర్ ప్యూరిఫై చేసే పరికరాలను ప్రదర్శించారు. వీటిని పాఠశాల ప్రిన్సిపల్ పవన్ కుమార్ తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ సైన్స్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విస్సన్నపేట డిప్యూటీ తహశీల్దారు మోతియాల్లాల్, ఆర్ఐ, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల ప్రిన్సిపల్ పవన్ కుమార్

నిబంధనలను అతిక్రమించిన వారికి జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ : ప్రతి మంగళవారం జరిగే మొబైల్ కోర్టులో భాగంగా కార్పొరేషన్ కోర్టు న్యాయమూర్తి యు.రామ్మోహన్ సర్కిల్–1 కార్యాలయంలో మొబైల్ కోర్టును నిర్వహించారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై 40 కేసులు నమోదు చేసి వారిని న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు. వీటిలో ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహింస్తున్న వ్యక్తులను, విచ్చలవిడిగా పశువులను రోడ్లపైకి వదిలివేసే వ్యక్తులను, రోడ్లపై చెత్త వేసే వారిని నేరాల కింద వారికి న్యాయమూర్తి రూ.20,510 జరిమానా విధించారు. ఈకార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్లు డా.సురేష్ బాబు పాల్గొన్నారు.

రైతులకు దన్నుగా 'భరోసా)

(మొదటి పేజీ తరువాయి)

హారిక పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా జిల్లాల కలెక్టర్లు డిల్లీరావు, రంజిత్ బాషా మాట్లాడుతూ ఈ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వ సాయంతో కలిపి రాష్ట్ర ప్రభుత్వం సొంత భూమి కలిగిన రైతులతోపాటు కౌలుదారులకు పెట్టుబడి సాయంగా సంవత్సరానికి రూ.13.500 చొప్పున అందిస్తోందని, మేలో మొదటి విడతగా రూ.7,500, అక్టోబర్లో రెండో విడతగా రూ.4 వేలు, ఇప్పుడు రూ.2 వేలు కలిపి మొత్తం రూ.13,500 రైతుల ఖాతాలకు జమ చేసిందన్నారు. కృష్ణాజిల్లాలో గత డిసెంబర్లో సంభవించిన మాండూస్ తుపాను కారణంగా 1,664 హెక్టార్లలో వరి పంట నష్టపోయిన 3,445 మంది రైతులకు రూ.2.49 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేసినట్లు తెలిపారు. గొల్లపూడిలో జరిగిన కార్యక్రమంలో ఇంకా జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ నాగిరెడ్డి, ఎఎంసి ఛైర్మన్ కె.సురేష్, ఎపి ఫైబర్ నెట్ ఛైర్మన్ గౌతమ్‌రెడ్డి, కాపు, విశ్వబ్రాహ్మణ, గౌడ కార్పొరేషన్ల ఛైర్మన్లు అడపా శేషు, టి.శ్రీకాంత్, ఎ.శివరామకృష్ణ, ఆర్‌టిసి రీజనల్ ఛైర్‌పర్సన్ టి.పద్మావతి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ టి.జమలపూర్ణమ్మ, వైసిపి తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి దేవినేని అవినాష్, జిల్లా వ్యవసాయ అధికారి ఎం.విజయభారతి, ఎడిఎలు బి.వెంకటేశ్వరావు, ఎం శ్రీనివాసరావు, డి.రమణ మూర్తి, సిహెచ్ శ్రీనివాసరావు, డిప్యూటి ప్రాజెక్టు మేనేజర్ విజయకుమారి, జిల్లా ఉద్యానవన శాఖాధికారి బాలాజీ కుమార్, మండల వ్యవసాయ అధికారులు ఎం.స్వప్న, వాసునాయక్, శైలజ, శ్రీనివాస్, ఎంపిపి ప్రసన్న కుమారి, వైస్ ఎంపిపి వేమూరి సురేష్, ఎంఆర్ఒ జహ్నవి, ఎంపిడిఒ భార్గవి, జడ్‌పిటిసి సువర్ణరాజు పాల్గొన్నారు. మచిలీపట్నంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ జన్ను రాఘవరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్‌వైవీఎస్.మనోహరరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి ఎన్.శ్రీనివాసరావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి చంద్రశేఖరరావు, జిల్లా ఉద్యానశాఖ అధికారి జె.జ్యోతి, ఎపి ఎంఐపి పీడీ విజయలక్ష్మి, జిల్లా ట్రైనింగ్ కోఆర్డినేటర్ కె.జ్యోతీరమణి, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు ఎస్.నాగేశ్వరరావు, టి.శ్రీనివాస్, మచిలీపట్నం వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త ఎం.గిరిజారాణి, వ్యవసాయ శాఖ సహాయకులు మణిధర్ పాల్గొన్నారు.

పనుల నాణ్యతను పరిశీలించిన దినకర్

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న పలు ఆధునీకరణ పనులను నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మంగళవారం ఇంజనీరింగ్ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సర్కిల్ –1 పరిధిలో గల 41వ డివిజన్‌లోని స్మశాన వాటికలో నిర్మించిన ప్రహరి గోడను, 39వ డివిజన్‌లోని రైతుబజార్‌లో నిర్మించిన బిల్డింగు ప్లస్టింగ్‌ను, 46వ డివిజన్ కే.ఎల్.రావు నగర్‌లో గల దోభిఖానాను పరిశీలించారు. అధికారులను వివరాలు అడిగితెలుసుకొని పలు సూచనలు చేశారు. అభివద్ధి పనులల్లో నాణ్యతా ప్రమాణాలు ఎలా ఉన్నాయో పూర్తిస్థాయిలో పరిశీలించారు. ఈపర్యటనలో ఇఇ నారాయణ మూర్తి, హెల్త్ ఆఫీసర్ డా.సురేష్ బాబు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE Ist ADDL. JUNIOR CIVIL JUDGE AT :: SANGAREDDY
I.A.NO. OF 2023
IN
O.S.NO. 341 OF 2021
Between:
Smt. J.Rani & Others
....Petitioners/Plaintiffs
AND
Kanjarla Sarvamma & Others
....Respondents/Defendants
To
Vallurupally Anitha W/o. Satyanarayana Rao, Aged about 53 yrs, Occ: House wife, R/o.H.No.5-158-1, Guddlavalleru Village & Mandal, Krishna District.
NOTICE
Take notice that our clients J.Rani & Others filed the above suit for partition and separate possession of land bearing Sy. No. 71/AA admeasuring Ac.2-29 gts., situated at Chitkul Village. Patancheru Mandal, Sangareddy district, before the Hon'ble 1st Additional Junior Civil Judge at Sangareddy in respect of suit schedule properties vide O.S. No.341 of 2021 and I.A. No.86 of 2021 are also filed for interim order. The case is posted to **09-03-2023** for your appearance. On that day you may appear before the said court by **10:30** a.m. either in person or through advocate failing which the case will be decided in your absence.
BY ORDER OF THE COURT
V. MANJULA REDDY,
Advocate,
Sangareddy,
Cell : 8522955746

CHANGE OF NAME
I, AHMED RUKUNWUDIN BILAL (Old Name), S/o. Sukri Ruknuddin Mohammed, Resident of Door No. 27-14-96, Flat No.2/1, Hilton Towers, Rajagopalachari Street, Governorpet, Vijayawada, NTR District, A.P. My Name has been changed to **AHMED RUKNUDDIN BILAL (New Name)** Hereafter my name is known as **AHMED RUKNUDDIN BILAL.**

మహారాజశ్రీ విజయవాడ నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
ఐ.ఎ. 279/2021 ఇన్ ఓ.యస్. 1199/2019
Between:
1. Tummalapenta Venkata Narasamma (Died)
2. P.Parvathi @P.SivaParavathi Devi
3. T. Siva Nageswara Rao
4. T.SambaSiva Rao
5. T.Srinivasa Rao - Petitioners
And
Shaik Meera Shariff - Respondant
To,
Shaik Meera Shariff S/o. Shaik Babu, Shop No: 3, 2nd Floor, D.No. 66-5-6, M.G.Road, Near NTR Circle, Patamata, Vijayawada-10.
పైనెంబర్ పిటిషన్‌లో రెస్పాండెంట్‌కి నోటీసు నిమిత్తం శ్రీకోర్టువారు ది.09–03–2023వ తేదిన వాయిదా వేసినారు. గాన సదరు తేదిన పైకోర్టులో ఉదయం 10.30ని॥లకు మీరుకాని మీతరుపున ప్లీడరు గాని హాజరై తగిన ఆక్షేపణలు తెలుపుకొనని ఎడల మీ పరోక్షమందు తీర్మానించ గలరని ఇందుమూలంగా తెలియజేయటమైనది.
(By Court Order) **ఇట్లు**
కొత్తపల్లి సంజీవ్
అడ్వకేట్, విజయవాడ

మహారాజశ్రీ విజయవాడ నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
ఐ.ఎ. 278/2021 ఇన్ ఓ.యస్. 1199/2019
Between:
1. Tummalapenta Venkata Narasamma (Died)
2. P.Parvathi @P.SivaParavathi Devi
3. T. Siva Nageswara Rao
4. T.SambaSiva Rao
5. T.Srinivasa Rao - Petitioners
And
Shaik Meera Shariff - Respondant
To,
Shaik Meera Shariff S/o. Shaik Babu, Shop No: 3, 2nd Floor, D.No. 66-5-6, M.G.Road, Near NTR Circle, Patamata, Vijayawada-10.
పైనెంబర్ పిటిషన్‌లో రెస్పాండెంట్‌కి నోటీసు నిమిత్తం శ్రీకోర్టువారు ది.09–03–2023వ తేదిన వాయిదా వేసినారు. గాన సదరు తేదిన పైకోర్టులో ఉదయం 10.30ని॥లకు మీరుకాని మీతరుపున ప్లీడరు గాని హాజరై తగిన ఆక్షేపణలు తెలుపుకొనని ఎడల మీ పరోక్షమందు తీర్మానించ గలరని ఇందుమూలంగా తెలియజేయటమైనది.
(By Court Order) **ఇట్లు**
కొత్తపల్లి సంజీవ్
అడ్వకేట్, విజయవాడ

IN THE COURT OF THE 1ST ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
O.S. No. 695/21
Between:
Chukka SivaKumari -Plaintiff
And
Yarabikki Bhaskara Rao -Defendants
To,
1. Yarabikki Bhaskara Rao, S/o. Ramulu, resident of D.No. 19-14/1, Old Raja Rajeswari peta, Vijayawada-1.
Please take notice that the suit is filed for Recovery of suit amount based on Promissory Note executed by Defendant and the Hon□ble Court ordered Notice to Defendant and Posted the case to 16-03-2023 for your appearance. so you are here by directed to appear before the above Hon□ble court on 16-03-2023 at 10.30A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Hon□ble Court)
Date of Adjournment: 16-03-2023
T. Anjaneyulu
Advocate,
Vijayawada-3

ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

సిఐటియు, రైతు, కౌలు రైతు సంఘాల విమర్శ

ప్రజాశక్తి-యంత్రాంగం

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వరంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తోందని పలు ప్రజాసంఘాల నాయకులు తీవ్రస్థాయిలో విమర్శించారు. ఏప్రిల్ ఐదోతేదీన రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు,

మాట్లాడుతున్న మాదల వెంకటేశ్వరరావు

మాట్లాడుతున్న పంచకర్ల రంగారావు

రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మి సంఘాల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా మంగళవారం ప్రచార కార్యక్రమాలు జరిగాయి. **కలెక్టరేట్ (కృష్ణా):** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ,రైతు వ్యతిరేక విధానాలు నిరసిస్తూ కార్మిక సంఘాల సమైక్య ఆధ్వర్యంలో ఏప్రిల్ 5వ తేదీన తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు పిలుపు నిచ్చారు. చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ

మాట్లాడుతున్న ఆర్.రఘు

మంగళవారం స్థానిక జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రంలో ప్రజా సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు, అంగన్వాడి జిల్లా కార్యదర్శి ఏ రమాదేవి, సిఐటియు మచిలీపట్నం నగర అధ్యక్ష కార్యదర్శులు .బి సుబ్రమణ్యం, సి హెచ్ జయ రావు వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. **గన్నవరం :** దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు,కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5వ తేదీన జరగనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ గన్నవరం నియోజకవర్గంలో 40వేల కరపత్రాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సిఐటియు జిల్లా నాయకులు ఆర్. రఘు, సిఐటియు నాయకులు కళ్ళం వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అజ్మీర వెంకటేశ్వరరావు, బి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం గన్నవరం సిఐటియు కార్యాలయంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక సమావేశంలో వారు మాట్లాడారు. **బంటుమిల్లి :** గుండా బత్తుల ఆంజనేయులు భవనంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు అధ్యక్షతన సదస్సు జరిగింది. ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలపై ముఖ్యంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులపై విపరీతమైన భారాలు మోపుతున్నారని విమర్శించారు. పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కారుచౌకగా అమ్మేస్తున్నారన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై.నరసింహారావు, జిల్లా కార్యదర్శి ధన శ్రీ, మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, రైతు సంఘం మండల కార్యదర్శి ఎల్.అజయ్‌ఘోష్; వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నాగిశెట్టి చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు నాగరాజు, సిఐటియు పెదన మండల కార్యదర్శి పంచల నరసింహారావు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.వి.గోపాలరావు, వంగల రాజా, కౌలు రైతు మండల ఉపాధ్యక్షులు జన్యావుల రామారావు తదితరులు పాల్గొన్నారు.

అందరూ సోదరభావంతో మెలగాలి

పెదపారుపూడి తహశీల్దార్ నాగభూషణం

ప్రజాశక్తి-పెదపారుపూడి

కుల,మత, ప్రాంతం, జాతి, వర్ణ, లింగ బేధాలు పాటించకుండా ప్రతిఒక్కరూ సోదరభావంతో మెలగాలని పెదపారుపూడి

తహశీల్దార్ వరికూటి నాగభూషణం కోరారు. మండల కేంద్రమైన పెదపారుపూడి దళితవాడలోని కమ్యూనిటీ హాలులో 'మానవ హక్కులు-వాటి పాత్ర' అనే అంశంపై ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ప్రతిఒక్కరూ సమాజంలో స్వేచ్ఛగా బ్రతకటానికి రాజ్యాంగం అనేక హక్కులు కల్పించిందని వివరించారు. వాటిని తెలుసుకోవటం ద్వారా బాధ్యత గల పౌరులుగా మెలగవచ్చునన్నారు. అంటరాని తనం నేరమనీ, ఎవరైనా దానిని పాటిస్తే కఠినంగా శిక్షకు గురౌతారన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒపి ఆర్ డి ఎం.నాగిరెడ్డి, ఏఎస్ఐ సత్యనారాయణ, గ్రామ రెవెన్యూ అధికారి చాట్ల అజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉల్లిపాలెంలో 'ఇదేం ఖర్మ'

ప్రజాశక్తి-కోడూరు

గ్రామాల్లో అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని కోడూరు మండల మాజీ జడ్పిటిసి బండే శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం కోడూరు మండల పరిధిలోని ఉల్లిపాలెం, కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్రా రెడ్డిపాలెం గ్రామాల్లో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి

గత ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో చేసిన అభివృద్ధి పనుల గురించి ప్రస్తుత ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాల గురించి ప్రజలకు వివరించారు. మళ్లీ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్య, ఆరోగ్య సేవలు పూర్తిస్థాయిలో అందించాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్స పొందిన రోగుల గ్రీవెన్స్ పరిష్కారానికి గ్రామస్థాయిలో పరిశీలించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లో డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ సుమన్, డిఎంఅండ్ హెచ్ డాక్టర్ గీతాబాయి, డిసిహెచ్ఎస్ డాక్టర్ ఇందిరాదేవి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ కేశవకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ యాత్రలో దేవినేని గౌతమ్

ప్రజాశక్తి-ఉయ్యూరు

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్రంలో చేపట్టిన యువగళం పాదయాత్రకు

లోకేష్‌తో పాదయాత్రలో దేవినేని గౌతమ్

మద్దతు పలుకుతూ పార్టీ నాయకుడు, చలసాని పండు చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకుడు దేవినేని గౌతమ్ మంగళవారం చంద్రగిరి నియోజకవర్గంలో మర్యాదపూర్వకంగా కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పెనమలూరు నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి, పార్టీ బలోపేతం గురించి లోకేశ్ చర్చించారని గౌతమ్ తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ గెలుపుతోపాటు రాష్ట్రంలో పార్టీ తిరిగి అధికారంలోకి తెచ్చేందుకు కృషిచేయాలని లోకేష్ సూచించారని తెలిపారు. అందుకు తనవంతు శాయశక్తులా కృషిచేస్తానని చెప్పినట్టుగా గౌతమ్ వెల్లడించారు.

నాంచారమ్మ జాతరకు ఏర్పాట్లు : తహశీల్దార్

ప్రజాశక్తి-కోడూరు

నాంచారమ్మ తల్లి జాతర మహోత్సవానికి సంబంధించి యాత్రికులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, అన్ని శాఖల అధికారులు సమిష్టి కృషితో విజయవంతం చేయాలని తహశీల్దార్ ఎస్‌కె లతీఫ్ పాషా కోరారు. మండలంలోని విశ్వనాథపల్లి గ్రామంలోని అద్దంకి నాంచారమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో వివిధ శాఖల అధికారులతో మార్చి 6,7 తేదీల్లో జరగనున్న జాతర ఏర్పాట్లపై జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు లక్ష మంది పైగా యాత్రికులు రావచ్చునని అంచనా వేశామన్నారు. అన్ని శాఖల అధికారులు యాత్రికులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఏర్పాటులు చేయాలని ఆయన ఆదేశించారు. ఎక్కడ కూడా పారిశుధ్య సమస్యలు తలతెత్తకుండా పంచాయతీ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. విద్యుత్ శాఖ అధికారులు రెండు రోజులపాటు కరెంట్‌కు అంతరాయం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎస్సై వి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అవనిగడ్డ డిఎస్పీ మహబూబాషా ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందిని పటిష్టమైన బందోబస్తుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి సీతారామయ్య మాట్లాడుతూ అమ్మవారి జాతర మహోత్సవానికి

మాట్లాడుతున్న తహశీల్దార్ ఎస్‌కె లతీఫ్‌పాషా

సంబంధించి ఇప్పటికే ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. అమ్మవారిని దర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అనంతరం జాతర మహోత్సవాల పోస్టర్‌ను అధికారులు, ప్రజాప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొప్పనాతి శేషుబాబు, ఎంపిడిఒ నాగ రేవతి, ఆలయ కమిటీ చైర్మన్ ముప్పిరిశెట్టి శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఏఈ విజయకుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రవి ప్రకాష్, జిల్లా రైతు నాయకులు కొండవీటి వెంకటనారాయణరావు, కార్యదర్శి ఏడుకొండలు, ఆలయ గుమస్తా ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

నేటి నుంచి హైదరాబాద్‌కు మరో రెండు బస్సులు

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఉయ్యూరు ఆర్టీసీ డిపో నుండి హైదరాబాద్ బీహెచ్ ఈ ఎల్ బుధవారం నుండి మరో రెండు బస్సులు నడుపుతున్నట్టు డిపోమేనేజర్ కేఎస్‌ఆర్కే ప్రసాద్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 10, రాత్రి 9-30 గంటలకు బస్సులు బస్ స్టాండ్ నుండి బయలదేరి వెళాయని పేర్కొన్నారు.



సిపిఎం నాయకుడు వేమూరి వరప్రసాదరావు మృతి

ప్రజాశక్తి-ఘంటసాల

ఘంటసాల మండలం దేవరకోట గ్రామానికి చెందిన వేమూరి వరప్రసాదరావు (63) మృతి చెందారు. మొదట నుండి ఆయన పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. వరప్రసాదరావుతోపాటుగా ఆయన కుటుంబ సభ్యులు కూడా పార్టీ నిర్వహించే పోరాటాల్లో పాల్గొంటున్నారు. కుమార్తె వేమూరి శ్రీనిత తన తండ్రికి అంత్యక్రియలు నిర్వహించారు. సిపిఎం నాయకులు యద్దనపూడి మధు, వాకా రామచంద్రరావు, అంజయ్య, జోంతన్, రమేష్, సత్యనారాయణ, ఎంపీపీ వేమూరి రజనీ కుమారి, గొర్రెపాటి రామకృష్ణ, అయినపూడి విజయకుమార్, అవనిగడ్డ పూర్వ డీఎస్పీ హరి రాజేంద్రబాబు, దోనేపూడి గోపీకృష్ణ తదితరులు అంత్యక్రియలలో పాల్గొన్నారు.

'రైతులను నిలువునా దగా చేస్తున్న ప్రభుత్వం'

కలెక్టరేట్ (కృష్ణా) : రైతు భరోసా పేరుతో రాష్ట్రంలో రైతులను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిలువునా ముంచుతున్నారని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర, మాజీ ఎంపి, టిడిపి కృష్ణాజిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు విమర్శించారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల ముందు రైతులకు రూ.15 వేలు ఇస్తామన్న జగన్ ఎన్నికల

మాట్లాడుతున్న కొల్లు రవీంద్ర

తరువాత రూ.7500లు మాత్రమే ఇస్తున్నారన్నారు. కేంద్రం ఇస్తున్న రూ.6000 కలుపుకుని రూ.13,500 ఇస్తున్నామని డబ్బా కొడుతున్నాడన్నారు. రైతు భరోసా పేరుతో జగన్ చెప్పేవన్నీ అబద్దాలేననానరు. రైతులకు వేల కోట్ల సాయం చేశామంటూ ఇచ్చిన ప్రకటనలన్నీ మోసపూరితమేనన్నారు. రైతుల ఆత్మ హత్యల్లో ఆంధ్రప్రదేశ్ మూడోస్థానంలో ఉందన్నారు. ఇప్పటివరకు 3 వేల మంది రైతులు ఆత్మ హత్యలకు పాల్పడ్డారన్నారు. ఎన్నికల ముందు ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటుచేస్తామని చెప్పారని గుర్తుచేశారు. ఎంత మందికి ఇచ్చారో ప్రకటించాలని కోరారు. ధాన్యం కొనుగోళ్లలో పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో వైసిపికి గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో టిడిపి నగర అధ్యక్ష కార్యదర్శులు ఇలియాస్ పాషా, కాంతారావు,మాజీ ఎంపిపి కాగిత వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

జూపూడిలో ఢిల్లీ బృందం పర్యటన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: జూపూడి గ్రామ పంచాయితీ పరిధిలో మంగళవారం మినిస్ట్రీ ఆఫ్ పంచాయతీరాజ్, డైరెక్టర్

ఆఫ్ పంచాయితీరాజ్ ఢిల్లీ బృందం పర్యటించింది. 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం, రైతు భరోసా కేంద్రాల పనితీరు వెల్‌నెస్ సెంటర్లు అంగన్‌వాడీ సెంటర్ల పనితీరు నిధులు వినియోగం ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లి పంచాయితీ రాజ్ శాఖ రమిత్ మౌర్య డైరెక్టర్ ఆఫ్ పంచాయితీరాజ్ సతేంద్రరఘునిలై కె సింగ్, జిల్లా పంచాయితీ అధికారి జె సునీత, డివిజన్ పంచాయితీ అధికారి కె చంద్రశేఖరరావు, ఎంపిడిఓ బివి రామకృష్ణనాయక్, ఈవోపిఆర్‌డి రఫీ, సర్పంచ్ కాకి దేవమాత, పంచాయతీ కార్యదర్శి జి.మునీశ్వరరావు పాల్గొన్నారు.

గెలాక్సీ ఎస్23 అమ్మకాలు ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

శామ్‌సంగ్ ఫ్లాగ్‌షిప్ స్మార్ట్ ఫోన్ సిరీస్ అయిన గెలాక్సీ 23 సిరీస్ అమ్మకాలు ప్రారంభమయ్యాయని సంస్థ రీజనల్ ప్రతినిధి కె.ఎస్.రావు ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త గెలాక్సీ ఎస్ 23 సిరీస్ కోసం ఎదురుచూస్తున్న కస్టమర్లు ఎంపిక చేసిన రిటైల్ ఔట్‌లెట్ల ద్వారా కొనుగోలుచేసుకోవచ్చని తెలిపారు. ఈఫోన్‌లో సరికొత్త 200 ఎంపీ సెన్సార్ , కస్టమ్ డిజైన్ చేయబడిన స్నాప్‌డ్రాగన్ 8జెన్ 2 మొబైల్ ఫ్లాట్‌ఫామ్‌తో అందిస్తున్నామని తెలిపారు. రానున్న కాలంలో మరిన్ని కొత్త ఆవిష్కరణలు తీసుకురానున్నట్లు తెలిపారు.

గ్రామ రెవెన్యూ సహాయకులకు ఉద్యోగోన్నతి కల్పించాలి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: గ్రామ రెవెన్యూ అధికారుల ఖాళీ పోస్టులలో గ్రామ రెవిన్యూ సహాయకులకు ఉద్యోగోన్నతి

ద్వారా భర్తీ చేయాలని గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం అధ్యక్షులు జి.ధైర్యం, ప్రధాన కార్యదర్శి కె.సత్యరాజు తెలిపారు. ఈ సందర్భంగా అడిషనల్ సిసిఎల్‌ఎ ఇంతియాజ్‌ను నగరంలోని ఆయన కార్యాలయంలో కలసి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా జి.ధైర్యం, సత్యరాజు మాట్లాడుతూ వీఆర్‌ఎలు, పార్ట్ టైం ఉద్యోగులు, అనునిత్యం రీ సర్వే, ఇతర పనులు కోసం ఫీల్డ్‌లో ఉంటున్నారన్నారు. ఫేస్ యాప్ నుండి మినహాయింపు ఇవ్వాల్సిందిగా కోరారు. అలాగే గ్రామ సహాయకులకు డిఎ మంజూరు చేయాలన్నారు. గ్రామ రెవిన్యూ సహాయకులకు పదోన్నతి ద్వారా ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. ఈసందర్భంగా ఇంతియాజ్ వారి సమస్యలను విని సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఇంతియాజ్‌ను కలిసిన వారిలో రెవిన్యూ జెఎసి రాష్ట్ర చైర్మన్ వి.ఎస్. దివాకర్ , సంఘ సభ్యులు ఏ.వెంకట రమణ, పి.ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన దుర్గగుడి పాలకమండలి

ప్రజాశక్తి-వన్‌టౌన్: దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణను దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు,

పాలకమండలి సభ్యులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈనెల 27వ తేదీన జరిగిన పాలకమండలి సమావేశంలో చర్చించిన అంశాలను మంత్రికి రాంబాబు వివరించారు. ఈ సందర్భంగా పాలకమండలి నిర్ణయాలను మంత్రి అభినందించినట్లు తెలిపారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు మరింత ఉధతం చేస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు తెలిపారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని వెలగా లక్ష్మణరావు భవన్‌లో ఎన్టీఆర్ జిల్లా సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో బాబూరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ సంస్థల అనుకూల బడ్జెట్ అని, ఆహార, ఇంధన సబ్సిడీ కోతలు పెట్టడం సామాన్య ప్రజలకు భారాలే అని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలం అయ్యారన్నారు. విద్యుత్ ఉత్పత్తి సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. సోలార్ విద్యుత్ ప్లాంట్ పునరుద్ధరణ పేరుతో రైతులకు ఉచిత విద్యుత్‌ను కాదని, మోటార్స్ కీ మీటర్స్ పెట్టడం సామాన్య రైతులకు ఉచిత విద్యుత్ దూరం చేయడమేనని దీనిని రైతులు ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీలో, కార్పొరేషన్‌లో నీటి మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలన్నారు. రైతులకు రాష్ట్రంలో ధ్యానం బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వం మోసం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పివి ఆంజనేయులు, ఎన్ సిహెచ్ శ్రీనివాస్, కోట కళ్యాణ్, ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్, మండల నాయకులు ఎ విఠల్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శనీయం గాడిచర్ల జీవితం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: గ్రంథాలయాల స్థాపనలో విశేష కృషి చేసిన గాడిచెర్ల హరి సర్వోత్తమంరావు జీవితం యువతకు ఆదర్శప్రాయమని రాష్ట్ర సమాచార, పౌర సంబంధ శాఖ సంయుక్త సంచాలకులు పి.కిరణ్ కుమార్ అన్నారు. ఆదర్శ దేశభక్తుడు గాడిచెర్ల హరిసర్వోత్తమ రావు 63వ వర్ధంతి సందర్భంగా నగరంలోని సర్వోత్తమ భవన్ నందు సభ మంగళవారం జరిగింది. ఈకార్యక్రమంలో పాల్గొన్న కిరణ్‌కుమార్ మాట్లాడుతే వందేమాతరం, ఆంధ్రోద్యమం, తదితర ఉద్యమాలలో గాడిచెర్ల వారి వీరోచిత పాత్ర నిరుపమానమని అంటూ మహనీయుల జీవిత చరిత్రలు జాతిని ప్రభావితం చేస్తాయన్నారు. గాడిచెర్ల ఫౌండేషన్ అధ్యక్షులు కె. చంద్రశేఖర కల్కురా మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వం ప్రజలలో అవిద్య, అజ్ఞానం రుపుమాపడానికి వారు సాగించిన పోరాటాలను ఉద్యమాలను ప్రస్తావించారు. ప్రముఖ సాహితీవేత్త కొప్పర్తి రాంబాబు

మాట్లాడుతూ గాడిచెర్ల జీవితం చదివితే ఎంతో ఉద్వేగం కలుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ ప్రదాన కార్యదర్శి డాక్టర్ రావి శారద మాట్లాడుతూ నాడు సాగిన అనేక సాంఘిక, రాజకీయ, సంస్కరణ ఉద్యమాలలో గాడిచెర్ల వారి పాత్ర బలంగా ఉందన్నారు. ఈసందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో విజేతలకు బహుమతులు అందచేశారు.

ఉత్కంఠభరితంగా కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని ఎస్‌జిఎస్ కళాశాల ప్రాంగణంలో రెండో రోజు మంగళవారం కబడ్డి పోటీలు ఉత్కంఠభరితంగా కొనసాగుతున్నాయి. ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో సామినేని వెంకట మల్లికార్జున ప్రసాద్ మెమోరియల్ రాష్ట్రస్థాయి మహిళ ఆహ్వాన కబడ్డీ పోటీలలో 26 జిల్లాల నుండి 13 జట్లు పాల్గొన్నాయి.

ఆలయ పనులు ముమ్మరం

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక కొత్తపేటలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నట్లు మంగళవారం దేవస్థానం పాలకవర్గ అధ్యక్షులు వంజరపు సూర్యారావు, కార్యదర్శి మురపాల దుర్గారావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు గతంలో దేవాదాయశాఖ నుండి మంజూరు చేసిన కోటి రూపాయల నిధులతో పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ఎప్పటికప్పుడు అధికారులు పనులను పర్యవేక్షిస్తున్నారని, పనుల విషయంలో ఎటువంటి పుకార్లను నమ్మవద్దని వారు యాత్రికులకు విజ్ఞప్తి చేశారు. దేవాదాయ శాఖ అధికారులు, తమ కమిటీ సభ్యుల సహకారంతో ఆలయ అభివద్ధి పనులను నిరాటంకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఆద్యంతం అద్భుతం

- ఎంఎస్ఆర్ సైన్స్ ఎగ్జిబిషన్లో చిన్నారి శాస్త్రజ్ఞులు
- ఆస్ట్రోనాట్ నుండి ఎలక్ట్రానిక్ చెత్త బుట్ట ప్రయోగం

పరిశీలిస్తున్న అమర్ సుధీర్

ప్రజాశక్తి-వన్‌టౌన్

ఆస్ట్రోనాట్, ఎలక్ట్రానిక్ చెత్తబుట్ట, ఎయిర్‌స్ప్రే, విద్యుత్ ప్రసారంలో ఉండే అనేక రూపాలను కళ్లకు కట్టినట్లు చూపిన చిన్నారులు వీక్షకులను అబ్బురపరిచారు. దేశవాళీగా తయారు చేసే అతి తక్కువ ఖరీదైన స్పేస్‌సూట్ అక్కడకు వచ్చిన వారిని ఆశ్చర్యపరిచింది. సైన్స్ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం విజయవాడ వన్‌టౌన్‌లోని మద్ది సుబ్బారావు ఇంగ్లీషు మీడియం స్కూల్లో సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఎగ్జిబిషన్‌ను ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ఇన్‌ఛార్జి, ప్రముఖ మానసిక వికాస నిపుణులు డాక్టర్ బి.ప్రసాదుబాబు, స్కూల్ సెక్రటరీ అమర్‌సుధీర్, అధ్యక్షులు మద్ది సుబ్బారావు, కోశాధికారి కొత్త నాగేశ్వరరావు, ప్రత్యేక అధికారి నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు డాక్టర్ శ్యామలాదేవి, పరిశీలించి ఎగ్జిబిట్లు ఏర్పాటు చేసిన విద్యార్థులను అభినందించారు. చిన్న వయస్సులోనే విద్యార్థినీ, విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిట్లలో అద్యంతం అబ్బురపరిచాయి. ముఖ్యంగా త్రీడి ప్రింటింగ్ ప్రస్తుత తరుణంలో టెక్నాలజీని ఉపయోగించుకుని అన్ని రకాల వస్తువులతోపాటు చిత్రాలనూ అద్భుతంగా గీస్తున్న త్రీడి ప్రింటింగ్ టెక్నాలజీ వీక్షకులను ఆకట్టుకుంది. అలాగే స్పేస్ సూట్ ధరించిన విద్యార్థి తన అనుభవాలను, స్పేస్‌లో పనిచేసే విధానాన్ని వివరించారు. ప్రస్తుతం వ్యవసాయరంగంలో ముందుకొస్తున్న పొలాలలకు నీరు, మందు పిచికారి చేసే యంత్రాలను, అవి పనిచేసే తీరును వివరించడం చూపరులను ఆకట్టుకుంది. ముఖ్యంగా ఎలక్ట్రానిక్ పద్ధతిలో పనిచేసే చెత్తబుట్ట వినియోగాన్ని విద్యార్థులు వివరించారు. సెల్‌ఫోన్, ఇతర యంత్ర పరికాలతో పనిచేసే పల్స్ ఆక్సీమీటర్‌పై వీక్షకులు పలువురు తమపల్స్‌ను చెక్ చేసుకుని విద్యార్థులను ఉత్సాహపరిచారు. ముఖ్యంగా విద్యార్థినులు సెన్సార్‌తోపనిచేసే వీధిదీపాల వ్యవస్థను ప్రదర్శించారు. విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో దాన్ని అదాచేసే మార్గంగా సెన్సార్ వీధిదీపాలు పనిచేస్తాయని విద్యార్థినులు వివరించిన తీరు ఆకట్టుకుంది. వెలుతురు తగ్గగానే వీధిలైటు ఆటోమ్యాటిక్‌గా వెలిగేలా ఆధునిక టెక్నాలజీని వినియోగించారు. ముఖ్యంగా ఇటీవల జరుగుతున్న ప్రమాదాల బారి నుండి ప్రాణాలను కాపాడేందుకు వీలైనంత త్వరగా అంబులెన్సులు చేరుకునేందుకు అవసరమైన రాడార్ వ్యవస్థను విద్యార్థులు ప్రదర్శనలో ఉంచారు. ఒక చిప్ అమర్చిన వాహానానికి ఎక్కడైనా ప్రమాదం జరిగిందే వెంటనే రాడార్ సంబంధిత కార్యాలయానికి వెంటనే మెసేజ్ అందిస్తుంది. దీని ఆధారంగా ప్రమాద ప్రాంతానికి వీలైనంత త్వరగా చేరుకుని అక్కడ బాధితులకు చికిత్స అందించేలా ఏర్పాటు చేసిన అధునిక వ్యవస్థ ఎలా పనిచేస్తుందనే అంశాన్ని విద్యార్థులు పలువురికి వివరించిన తీరు ఆకట్టుకుంది. దీనిపై పాఠశాల అధ్యక్షులు మద్ది సుబ్బారావు, కమిటీ కార్యదర్శి అమర్‌సుధీర్, కోశాధికారి కొత్త నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇటువంటి ఎగ్జిబిషన్ల ద్వారా విద్యార్థుల్లో ఉన్న మేథోశక్తి బయటకు వస్తుందని పేర్కొన్నారు. సైన్స్ వారోత్సవాల్లో భాగంగా ఎంఎస్ఆర్ ఇంగ్లీషు మీడియం స్కూల్లో దీన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. సమాజ ప్రగతిలో సైన్స్ నిర్వహించే పాత్ర అనిర్వచనీయమని వివరించారు. ప్రధానోపాధ్యాయులు శ్యామలాదేవి మాట్లాడుతూ పిల్లలను చైతన్యం చేయడంలోనూ, ప్రోత్సహించడంలోనూ యాజమాన్యం ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు.

పరిశీలిస్తున్న కొత్త నాగేశ్వరరావు

పరిశీలిస్తున్న డాక్టర్ శ్యామల



ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.